## రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ వెంటనే చేయాలి

**గజ్వేల్, మార్చి 26 (ప్రభాతవార్త):** రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని బిజెపి నాయకులు బండారు మహేష్, మండల అధ్యక్షుడు పంజాల అశోక్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారంవారు మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేయాలన్నారు. రైతులు రుణం కట్టకపోవడంతో బ్యాంకు అధికారులు వారి ఇంటి చుట్టూ తిరుగుతున్నారని, కట్టకపోతే ఇళ్ళకు తాళ వేస్తామని బెదిరింపులకు గురిచేస్తున్నారన్నారు. రేవంత్‌రెడ్డి మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ఇస్తానన్న 6 గ్యారంటీలను అమలు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని, లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ గజ్వేల్ నియోజకవర్గం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఉప్పల మధుసూదన్, శిలివేరుజనార్థన్, బిజెపి నాయకులు వంజరి రాజు, నరసింహచారి, నరేష్, వెంకటేష్, శ్రీకాంత్, నవీన్, శ్రీనివాస్, సతీష్, కుమార్‌గౌడ్, షణ్ముఖ, భీంకుమార్, రెక్షిగౌడ్, స్వామి, సంతోష్, దయానంద్, రవి, మణికంత పాల్గొన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## డిప్యూటీ తహసీల్దార్ ఎదుట ముగ్గురి బైండోవర్

**న్యాల్‌కల్, మార్చి 26, ప్రభాతవార్త:** మండలంలోని రుక్మాపూర్, ముంగి తండాలకు చెందిన ముగ్గురు వ్యక్తులను మంగళవారం డిప్యూటీ తహసీల్దార్ ముందు ఎక్సైజ్ కానిస్టేబుల్ రామకృష్ణ బైండోవర్ చేశారు. రుక్మాపూర్ తండాకు చెందిన ఇద్దరు, ముంగి తండాకు చెందిన ఒకరిని కానిస్టేబుల్ మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని తహసీల్దార్ కార్యాలయానికి తీసుకుపోయి డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి ముందు బైండోవర్ చేశారు.



రాజిరెడ్డి ఎదుటబైండోవర్ చేస్తున్న ఎక్సైజ్ కానిస్టేబుల్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మను చౌదరి

## మొదటి విడత ర్యాండమైజేషన్ పూర్తి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మను చౌదరి**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

లోక్‌సభ ఎన్నికలో భాగంగా పోలింగ్ సిబ్బంది మొదటివిడత ర్యాండమైజేషన్ పూర్తిచేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి అన్నారు. జిల్లా కలెక్టర్ మంగళవారం మొదటి విడుత ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వహించే ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు ఇతర పోలింగ్ అధికారులు 1009 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 4940 మందిని మొదటి విడత ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించడం జరిగిందన్నారు. 1235 మంది ప్రిసైడింగ్ అధికారులు 1235 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు ఉన్నారని తెలిపారు. అలాగే 2470 మంది ఇతర పోలింగ్ అధికారులున్నారని తెలిపారు. ప్రతి టీములో ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్, ఒక అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్ ఇద్దరు అదర్ పోలింగ్ ఆఫీసర్లు ఉంటారని వివరించారు. కార్యక్రమ ంలో జిల్లా రెవెన్యూ అధికారి నాగ రాజమ్మ, కలెక్టరేట్ ఏవో రెహమాన్, ఈడీఎం అనంద్ ఉన్నారు.

## పైప్‌లైన్ లీకేజీ.. వృధాగా పోతున్న మంచి నీరు



వృధాగా పోతున్న మంచి నీరు

**అమీన్‌పూర్, మార్చి 26 ప్రభాతవార్త:** ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు ఖర్చు చేస్తుంది. కానీ త్రాగు నిటి వృధాను అరికట్టడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ జెన్సీస్ స్కూల్ ఎదురుగా గత మూడు రోజులుగా పైప్ లైన్ లీకేజీ అయ్యి మంచి నీరు వృధాగా పోతుంది. దీని గురించి ఏ ఒక్క అధికారి పట్టించుకోవడం లేదు. ఇకనైనా అధికారులు పైప్ లైన్ లీకేజీని గుర్తించి మంచి నీరు వృధాగా పోకుండా చర్యలు తీసుకోవాలి.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను కలిసిన గౌడ సంఘం ప్రతినిధులు



మంత్రి పొన్నం ప్రభాకర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నేతలు

**కొమురవెల్లి, మార్చి 26, ప్రభాతవార్త :** రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను మంగళవారం హైదారాబాద్‌లోని స్వగృహంలో కొమురవెల్లి మండల గౌడ సంఘం ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి శేషవస్త్రం,లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామిగౌడ్, మాజీ ఎంపిటిసి ముత్యం లక్ష్మయ్యగౌడ్, గౌడ సంఘం ప్రతినిధులు ముత్యం నర్సింలుగౌడ్, బూడిగే గురువయ్యగౌడ్, దొడ్ల బిక్షపతిగౌడ్, ముత్యం ఉప్పలయ్యగౌడ్,మారగోని బిక్షపతిగౌడ్, ముత్యం ఉప్పలయ్యగౌడ్, ముత్యం పర్శరాములుగౌడ్. ముత్యం యాదగిరిగౌడ్, ముత్యం నాగరాజుగౌడ్ ముత్యం నర్సింలుగౌడ్

### మండలంలో యథేచ్ఛగా

## అక్రమంగా ఇసుక రవాణా

**బెజ్జంకి, మార్చి 26, ప్రభాతవార్త :** మండలంలో అక్రమంగా ఇసుక రవాణా మూడు పువ్వులు ఆరు కాయాలుగా విరాజిల్లుతూ ఇసుక రవాణా దారులకు కాసుల వర్షం కురిపిస్తుంది. మండలంలోని గాగిల్లాపూర్, తోటపల్లి గ్రామాల్లో గల మోయతుమ్మెద వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్ల ద్వారా ఇసుకను అక్రమంగా తరలిస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. ఇసుక అక్రమ రవాణాదారులు, అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నారు. పోలీసులతో పాటు టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేస్తున్న మండలంలో మాత్రం అక్రమ ఇసుక రవాణా మాత్రం అగడం లేదు. పలు ప్రభుత్వ నిర్మాణాల పేరిట అనుమతుల పేరుతో ఇసుకు రవాణా చేస్తూ అదే సమయంలో పక్కదారి పట్టిస్తూ అధిక ధరలకు అమ్ముకుంటున్నారు. ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిసు_్తన్నారు. ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లకు నంబర్ పేట్లు, లైసెన్స్ కలిగిన డ్రైవర్లు లేకపోవడం గమనార్హం, వాగు నుంచి పరిమితికి మించి ఇసుకను తీయడంతో భూగర్భ జలాలు అడుగంటి వాగు పరిసరాల్లో ఉన్న బోరు బావుల్లో నీటి ఎద్దడి ఎర్పడి పంట పొలాలు ఎండిపోతున్నాయని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవతో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్టవేయాలని రైతులు కోరుతున్నారు.



అక్రమంగా తరలిస్తున్న ఇసుక

# కాంగ్రెస్‌కు ఎందుకు ఓటు వేయాలి ?

- వంద రోజుల పాలన అంతా దండుగ
- ఓటర్లను నమ్మించి మోసం చేశారు
- బిఆర్ఎస్ జెండా..ఎజెండా తెలంగాణకోసమే
- మాజీ మంత్రి హరీష్‌రావు



మాట్లాడుతున్న హరీష్‌రావు

**సంగారెడ్డి బ్యూరో, మార్చి 26 ప్రభాతవార్త:** వంద రోజుల కాంగ్రెస్ పాలనలో చేసిందేమి లేదని, అంతా దండగే అని, ఏం చూసి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు ప్రశ్నించారు. మంగళవారం స్థానిక బీఆర్ఎస్ భవన్‌లో పార్లమెంట్ అభ్యర్థి, ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వంద రోజుల్లో అన్ని చేస్తామని చెప్పి రైతులను, మహిళలను, ఫించన్‌దారులను నిండా ముంచారన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని నమ్మించి తెలంగాణ ప్రజలను నట్టేట ముంచారన్నారు. హామీలన్నీ బోగస్ అని, పంటలకు నీళ్లు లేక రైతులు అల్లాడుతుంటే ముఖ్యమంత్రి ఢిల్లీ టూర్‌లు చేస్తున్నారన్నారు. పంటలను తగలబెట్టుకొని రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, ఉపాధి కోల్పోయిన 38 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులకు ఆత్మహత్య బాధితులను కలిసి పరామర్శించే సమయం లేదని, ప్రతిపక్ష పార్టీ నేతలను కలిసేందుకు సమయం ఉందన్నారు. 2 లక్షల రుణమాఫీ జరిగిందనా, 10 వేల పంట సాయం అందిందనా, 4 వేల ఫించన్ ఇస్తున్నందుకా ఏది నమ్మి తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేయాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ జెండా.. ఎజెండా తెలంగాణ హక్కులను కాపడటమే అన్నారు. ఓటర్లను నమ్మించి మోసం చేసి రాష్ట్రంలో బూటకపు, బూతుల పాలన సాగుతుందన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఎందుకు అమలు చేయలేదని, ఏ మోహం పెట్టుకొని మళ్లీ ఓట్లు అడుగుతున్నారన్నారు. రాష్ట్రానికి ప్రశ్నించే గొంతుక కావాలని, ఆరు గ్యారంటీలు అమలయ్యాయి అనుకుంటే కాంగ్రెస్‌కు ఓటు వేయాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. బీజేపీతో కలవనందుకే అక్రమ కేసులుపెడుతూ నాయకులను భయబ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటని అబద్ధపు ప్రచారంచేసి చోటాబాయి బడాబాయి అంటూ రేవంత్‌రెడ్డి భాజపాతో కలిసి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఆదాని చోర్ అని రాహుల్ గాంధీ అంటే, అదానితో రేవంత్‌రెడ్డి దోస్తీ చేస్తున్నారన్నారు. తెలంగాణ ప్రజలకు ఇలాంటి భూటకు పాలన నుంచి విముక్తి కలగాలన్నా, తెలంగాణ హక్కులను కాపాడే బాధ్యత కలిగిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఉన్నారు.



మాట్లాడుతున్న కిషన్‌రెడ్డి

## జహీరాబాద్ పార్లమెంట్ కో ఆర్డినేటర్‌గా రమేశ్‌గౌడ్

**నర్సాపూర్, మార్చి 26, ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నర్సాపూర్‌కు చెందిన బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేశ్‌గౌడ్ ను జహిరాబాద్ పార్లమెంట్ కోఆర్డినేటర్‌గా నియామకం అయ్యారు. ఈమేరకు మంగళవారం హైద్రాబాద్ లో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి తో కలిసిన రమేశ్‌గౌడ్ కు జహిరాబాద్ పార్లమెంట్ కోఆర్డి నేటర్‌గా నియమించి నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జహిరాబాద్ ఎంపి స్థానంలో బిజెపి అభ్యర్థిగా బరిలో ఉన్న బీబీపాటిల్ కు రమేశ్‌గౌడ్ అన్నివిదాలుగా సహకరిస్తు ఈఎంపి ఎన్నికల్లో పట్టుదలతో కృషి చేసి జహిరాబాద్ పార్లమెంట్ స్థానంలో బిజెపి అభ్యర్థి బీబీపాటిల్ ఎంపిగా విజయం సాధించేందుకు కృషి చేయాలని రమేశ్‌గౌడ్‌కు సూచించారు. ఈ సందర్భంగా జహిరాబాద్ పార్లమెంట్ కోఆర్డినేటర్ రమేశ్‌గౌడ్ మాట్లాడు తూ తనకు అప్పగించిన జహిరాబాద్ పార్లమెంట్ కోఆర్డినేటర్ గా తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి విజయం చేకూరడానికి కృషి చేస్తానని రమేశ్‌గౌడ్ వెల్లడించారు.

## ప్రశాంత వాతావరణంలో పదవ తరగతి పరీక్షలు

**జిల్లా అదనపు కలెక్టర్ రమేశ్**

**నర్సాపూర్, మార్చి 26, ప్రభాతవార్త:** నర్సాపూర్‌లో పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని జిల్లా అదనపు కలెక్టర్ రమేశ్ అన్నారు. మంగళవారం నర్సాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ రమేశ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఈ పరీక్షా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వసతులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. ఈమేరకు త్రాగునీరు, కరెంటు, మరుగుదొడ్లలో సౌకర్యాలు కల్పించి ఏ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. విధ్యార్థులు ఎలాంటి ఆందోళనలు చెందకుండా పరీక్షలు జాగ్రత్తగా రాయాలని సూచించారు.విద్యార్థులు పరీక్షా రాయడానికి వచ్చేటప్పుడు, పరీక్ష అనంతరం ఇంటికి వెళ్ళేటప్పునడు జాగ్రత్తగా వెళ్లాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను పరీక్షా కేంద్రానికి జాగ్రత్తగా పంపించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రమేశ్ తో పాటు రెవెన్యు సిబ్బంది సిద్దిరాంరెడ్డి, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, ఎస్ఐ 2 శ్రీనివాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నర్సాపూర్‌లోని పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ రమేశ్ తదితరులు

## సిపిఐ నేత జాజాల దుర్గయ్య హఠాన్మరణం

**నత్నాయపల్లిలో గ్రామంలో విషాదఛాయలు**

**నర్సాపూర్, మార్చి 26, ప్రభాతవార్త:** సిపిఐ సీనియర్ నాయకులు, సిపిఐ మండలకార్యదర్శి జాజాల దుర్గయ్య సోమవారం రాత్రి హఠాన్మరణం చెందాడు. మండల పరిధిలోని నత్నాయపల్లి గ్రామానికి చెందిన జాజాల దుర్గయ్య సిపిఐ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ చిలుముల విఠల్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడుగా ఉండి సిపిఐ పార్టీ భలోపేతానికి ఎనలేని కృషి చేశాడు. మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ విఠల్‌రెడ్డి తదనంతరం కూడ సిపిఐ పార్టీ తరపున రైతుల కోసం, భూముల కోసం ఎన్నోపోరాటాల్లో, ధర్నాల్లో,ర్యాలీల్లో ఎంతో చురుకుగా పాల్గొన్నారు.జాజల దుర్గయ్య సిపిఐ రంగు ఎర్రరంగు ఉండగా ఆ ఎర్రరంగు దస్తులే ధరించేవాడు దీంతో సిపిఐ అంటేనే దుర్గయ్య, దుర్గయ్య అంటేనే సిపిఐ అని ఉండేది. కాగా కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో భాదనడుతున్నట్లు కుటుంబీకులు తెలిపారు.మంగళవారం రాత్రి హఠాత్తుగా గుండె పోటు రావడంతో మృతి చెందాడని తెలిపారు. ఈ మేరకు మృతుడు దుర్గయ్యకు భార్య ఇద్దరు కుమారులున్నట్లు తెలిపారు. ఏ పార్టీ అయినా గ్రామంలోని సమస్యలను అధికారులకు తెలియజేసి అవి పరిష్కరించేంత వరకు విశ్రాంతి తీసుకునే వాడు కాదు. గ్రామంలో అందరితో మంచివాడుగా ఉంటూ అందరి మన్ననలు పొందాడు జాజాల దుర్గయ్య మృతి పట్ల సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి టిఎం ఖాలేక్, సిపిఐ నాయకులు రాజాగౌడ్ తదితరులు దుర్గయ్య భౌతికకాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు. ఈ మేరకు సంతాపం వ్యక్తం చేసి కుటుంభ సభ్యులను పరామర్శించడం జరిగింది. దుర్గయ్య మృతి చెందడంతో సిపిఐ పార్టీకి లోటని వారు పేర్కొన్నారు. దుర్గయ్య అందరితో కలుపుగోలుగా ఉండే సిపిఐ నాయకుడు దుర్గయ్య హఠాన్మరణం చెందడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

### కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు

## ఆకర్షితులై పార్టీలో చేరిన మహిళలు

**దుబ్బాక, మార్చి 26, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు దుబ్బాక పట్టణంలో 15, 19 వార్డు చెందిన 50 మంది మహిళలు ఫిదై మంగళవారం పట్టణంలో క్యాంప్ కార్యాలయంలో దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. 15,19 వార్డు నుండి బిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు ఆలేటి సరోజన, 19వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షుడు పర్స కార్తీక్, సకినాల రాధ, బొద్దుల సంధ్య, బడుగు రాధ, రుకుంబాయి, వెన్నెల, వాణి, లక్ష్మి, రేణుక, రేఖ, పద్మ, కవిత, బాగ్యలక్ష్మి, దేవవ్వ, తదితరులు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ప్రజలు మెప్పు పొందిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ప్రజారంజకంగా ఉందన్నారు. ఇంకముందు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మరింత మంచి పాలన అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యేస్ రెడ్డి, అనంతుల శ్రీనివాస్, మచ్చ శ్రీనివాస్, ఆకుల భరత్, చెక్కపల్లి పద్మయ్య, ఆకుల దేవెందర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



పార్టీ కండువ కప్పుతున్న చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

# గ్రామ పంచాయతీ నిధులను మాయం చేశారు..

**టేక్మాల్, మార్చి 26, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ నిధులన్ని మాయం చేశారని టేక్మాల్ పరిధిలోని బొడ్మట్‌పల్లి గ్రామసభలో గ్రామస్తులు గగ్గోలు పెట్టారు. మంగళవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో కొనేళ్లుగా నిర్వహిస్తున్న అంగడికి వచ్చిన ఆదాయాన్ని ఎవరికి ఇచ్చేది లేదని చెప్పి పాలకులు అధికారులు కుమ్మకై నిధులన్ని కాజేశారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి ఇంచార్జ్ గ్రామ ప్రత్యేకాధికారి శ్రీకాంత్ గ్రామపంచాయతీ కార్యదర్శి మౌనికలతో గ్రామస్తులు సమావేశమయ్యారు.గ్రామసభలో గ్రామ పంచాయతీ లెక్కలు చూపాలని పట్టుబట్టారు. 2017 నుండి 2023 వరకు వచ్చిన ఆ నిధులు రూ,7 లక్షల 12 వేల రూపాయలను ఆ పనుల, ఈపనుల పేరిట కాజేశారని తెలింది. మిగిలిన లక్ష 67వేల రూపాయలను సైతం డ్రా చేసేందుకు గాను అన్ని రికార్డులను సిద్ధం చేశారని తెలిసింది. పదవీకాలం ముగుస్తుందనే సర్పంచ్, వార్డు మెంబర్లు పాలకులు అనుకొనే నిధులన్ని కాజేశారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగు గంటల పాటు జరిగిన గ్రామ సభలో గ్రామ పంచాయతీలో జరిగిన పనుల వివరాలను చూపాలని అధికారులను పాలకులను గ్రామస్తులు నిలదీశారు.గ్రామంలో చేసిన అభివృద్ధి పనుల వివరాలను,లెక్కలను చూపాలని డిమాండ్ చేయడంతో చూపడానికి సంబంధిత అధికారులు తికమక పడ్డారు. పంచాయతీ లెక్కల్లోనపెద్ద అవినీతి జరిగిందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై గ్రామ పంచాయితీ కార్యదర్శి మౌనిక మాట్లాడుతూ తనకు ఆ నిధులకు ఆ సంబంధం లేదని తెలిపింది.

అప్పట్లో సెలవుల్లోనఉన్ననన్నారు. గ్రామ పంచాయితీ నిధుల దుర్వినియోగంపై జిల్లా స్థాయి అధికారులు సమాగ్ర విచారణ చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

### బొడ్మట్‌పల్లి గ్రామ సభలో గ్రామస్థుల గగ్గోలు



బొడ్మట్‌పల్లి గ్రామ సభలో పాలకులను, అధికారులను నిలదీస్తున్న దృశ్యం

### సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు పెడితే

## కేసులు నమోదు చేస్తాం : సిపి అనూరాధ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

సోషల్ మీడియాలో విద్వేషకర తప్పుడు పోస్టులు, మార్ఫింగ్ చేసి ఫోటోలు, రాజకీయ విద్వేషాలు రెచ్చగొట్టే పోసులు, శాంతి భ ద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు పెట్టే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని సీపీ డా॥అనురాధ హెచ్చరించారు. మంగళవారం అమె మాట్లాడుతూ ఐటి చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రజల మనో భావాలు దెబ్బతీసే విధంగా సోషల్ మీడియా వాట్సప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ పోస్టులు పెట్టవొద్దని అలా పెట్టిన వ్యక్తులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉన్నందన ప్రతి ఒక్కరూ నియమావళి పాటించాలన్నారు. ఎన్నికల్లో భాగంగా ప్రత్యేక సోషల్ మీడియా సెల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులు తప్పుడు వార్తలు పెట్టే వారిపై ఐటి యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామన్నారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లు ప్రజలు నమ్మవొద్దన్నారు. సామాజిక మాద్యమాలను వేదికగా చేసుకొని తప్పుడు, విద్వేషకర పోస్టులు చేసిన షేర్ చేసిన వారి సమాచారాన్ని సిద్దిపేట పోలీసు కమిషనరేట్ కంట్రోల్ రూం వాట్సప్ నంబరు 8712667100 అందించాలన్నారు. ప్రధానంగా యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నడుచుకోవాలని సోషల్ మీడియాలో అనవసరమైన పోస్టులు పెట్టి ఇబ్బంది పడొద్దన్నారు.

## వాహనాల తనిఖీ

**రూ.2,33,900 నగదు స్వాధీనం చేసుకున్న ఎఫ్ఎస్‌టి బృందం**

**నంగునూర్, మార్చి 26, ప్రభాతవార్త :** నంగునూర్ మండలం వెంకటాపూర్, ముండ్రాయిలో ఎఫ్ఎస్‌టి(ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం) విధి నిర్వహణలో భాగంగా వాహనాలు తనిఖీ చేయగా చేర్యాల మండలం అకునూర్ గ్రామానికి చెందిన రేసు బాలమల్లు కారులో ఎలాంటి అధారాలు లేకుండా తీసుకెళ్తున్న రూ.2,33,900 పట్టుకొని సీజ్ చేశారు. డబ్బులను కలెక్టర్ కార్యాలయంలో ఉన్న గ్రీవెన్స్ సెల్‌లో డిపాజిట్ చేయడం జరుగుతుందన్నారు. సదరు వ్యక్తి కలెక్టర్ కార్యాలయంలో ఉన్న గ్రీవెన్స్ అధికారులకు అధారాలు చూపించి డబ్బులు రిలీజ్ చేయించుకోవచ్చని అధికారులు తెలిపారు.

## రోజులు మారినా జిల్లా పేరు మారదా ?

**పాఠశాల బోర్డుపై మారని మెదక్ జిల్లా పేరు**




గార్లపల్లి పాఠశాల బోర్డుపై మారని మెదక్ జిల్లా పేరు

**మునిపల్లి, మార్చి 26, ప్రభాతవార్త:** ఆ బోర్డును నిత్యం ఉపాధ్యాయులు, విద్యార్థులు వారం, పక్షంరోజులకు ఓ మారు అధికారులు చూస్తున్నా తప్పును సరిదిద్దుకునేందుకు చొరవ తీసుకోకవపోడం విస్మయాన్ని కల్గిస్తోంది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... మండలంలోని గార్లపల్లి గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల బోర్డును ఆంధ్రప్రదేశ్ రాష్టంగా ఉన్న సమయంలో ఏర్పాటు చేశారు. 2012లో ప్రత్యేక తెలంగాణ ఏర్పడటం, అప్పటి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రాష్ట్రంలో కొత్త జిల్లాలను ఏర్పాటు చేశారు. అందులో భాగంగా ఉమ్మడి మెదక్ జిల్లాను సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లాగా మార్చిన విషయం విధితమే. మునిపల్లి మండలంలో కొత్తగా ఏర్పడిన సంగారెడ్డి జిల్లా పరిధిలోకి వచ్చింది. అయితే అప్పటికే పాఠశాల బోర్డును ఏర్పాటు చేసి ఉండటం, బోర్డుపై మెదక్ జిల్లా అని రాసి ఉంది. జిల్లా పేరు మారినా అధికారులు, కాని, పాలకులు కాని, పాఠశాల బాధ్యులు గాని మెదక్ జిల్లా పేరును మార్చి సంగారెడ్డి జిల్లాగా నమోదు చేయకపోవడం విడ్డూరంగా ఉందని ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. మెదక్ నుంచి సంగారెడ్డి జిల్లాగా వేరుపడి సంవత్సరాలు గడుస్తున్నా నేటికి జిల్లా పేరు మార్చకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, పాలకులు స్పందించి పాఠశాల బోర్డుపై సంగారెడ్డి జిల్లాగా మార్పు చేయాలని విద్యార్థులు, గ్రామస్థులు సూచిస్తున్నారు.

## రైతులు డ్రోన్ సదుపాయాన్ని వినియోగించుకోవాలి

**-జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్**

**మర్కుక్, మార్చి 26 (ప్రభాతవార్త):** రైతులు సాగుచేస్తున్న పంట పొలాలకు పురుగుమందుల పిచికారి చేయడానికి ఉపయోగపడే డ్రోన్‌ను వినియోగించుకోవాలని, దీనివల్ల తక్కువ ఖర్చుతో పాటు సమయం ఆదా అవుతుందని సిద్దిపేట జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం మర్కుక్ మండలకేంద్రంలోని రైతు వేదికలో డ్రోన్ ఉపయోగాలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్ మాట్లాడుతూ పైలెట్ శిక్షణ పొందిన తర్వాత మాత్రమే పంటలకు పిచికారి చేసుకోవాలని తెలిపారు. మధ్యాహ్నం సమయంలో, గాలి వేగం 5 మీటర్లకు మించి ఉన్నప్పుడు పిచికారి చేసుకోకూడదని, పొడి మందులు వాడినప్పుడు నాజిల్స్‌ను ఎప్పటికప్పుడు శుభ్రపరుచుకోవాలని, హైటెన్షన్ విద్యుత్ వైర్లు, ఎత్తయిన చెట్లు ఉన్నచోట జాగ్రత్తగా వినియోగించాలని సూచించారు. ఏకలవ్య ఫౌండేషన్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ డ్రోన్ వాడకం కార్మిక వినియోగాన్ని తగ్గించుకోవడం, సరైన మొత్తంలో పురుగుమందులను పిచికారి చేసుకోవడంలో డ్రోన్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని, తక్కువ వృధా, ఎక్కువ ఉత్పత్తి జరుగుతుందన్నారు. ఇఫ్కో సంస్థ సిద్దిపేట వారు జిల్లాలోని 6 రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు దాదాపు రూ. 16 లక్షల విలువైన డ్రోన్‌ను, వాహనాన్ని ఉచితంగా అందజేసినందుకు జిల్లా మేనేజర్ చంద్రబాబునాయుడు, జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య ఫౌండేషన్ ట్రస్టు అమరేష్, ఇఫ్కో జిల్లా మేనేజర్ చంద్రబాబునాయుడు, ఏఓ నాగేందర్‌రెడ్డి, ఏఈఓలు, కొండపోచమ్మ ఎఫ్‌పిసి చైర్మన్ కొండల్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



డ్రోన్‌పై రైతులకు అవగాహన కల్పిస్తున్న డిఏఓ శివప్రసాద్

## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ని అందిపుచ్చుకోవాలి: బల్జీత్ ఒబెరాయ్


తమ స్టాఫ్‌తో ప్రిన్సిపాల్ బల్జీత్ ఒబెరాయ్

దుండిగల్, మార్చి 26 (ప్రభాతవార్త): వియత్నాంలోని హనోయిలో నార్డ్ ఆంగ్లియా ఎడ్యుకేషన్ టీచింగ్ అండ్ లెర్నింగ్ కాన్ఫరెన్స్ పేరుతో జరిగిన ప్రతిష్టాత్మక గ్లోబల్ ఈవెంట్‌లో బౌరంపేటలోని ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు. పదిహేను దేశాల నుండి రెండు వందల మందికి పైగా విద్యావేత్తలు హాజరైన ఈసమావేశంలో ఓక్రిడ్జ్ ప్రిన్సిపాల్ బల్జీత్ ఒబెరాయ్ ఎడ్యుకేషనల్ లీడర్‌షిప్, ఇన్నోవేషన్‌పై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్( ఏఐని అందిపుచ్చుకోవాలన్నారు. బోధన, అభ్యాసం, స్కూల్ అడ్మినిస్ట్రేషన్‌లో ఏఐ సామర్థ్యాన్ని తెలియజేయడంతో పాటు టెక్నాలజీ అధ్యాపకులను ఎలా శక్తివంతం చేస్తుందో వివరించారు. ఇటువంటి సమావేశాల నిర్వహించడం ద్వారా అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలో సవాళ్లకు అనుగుణంగా అనువైన విద్యా ప్రమాణాలను నిర్ణించే దిశగా ఒక ముందడుగు అని తెలిపారు. సమావేశంలో నార్డ్ ఆంగ్లియా ఎడ్యుకేషన్ చీఫ్, ఎడ్యుకేషన్ ఆఫీసర్ డా.ఎలిస్ ఎకోఫ్(యుకె), కరికులం హెడ్ అనురాధ, ఏఐ యూనిట్ కో-ఆర్డినేటర్ శుభాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు దేశంలోనే ఆదర్శం : శ్రీగణేష్


కంటోన్మెంట్ 6వ వార్డులో సమస్యలు తెలుసుకుంటున్న కాంగ్రెస్ నేత శ్రీగణేష్

కంటోన్మెంట్, మార్చి 26 (ప్రభాతవార్త): కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని, ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసిన ఘనత సిఎం రేవంత్ రెడ్డికే దక్కిందని కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత ఎన్.శ్రీగణేష్ తెలిపారు. మంగళవారం కంటోన్మెంట్ 6వ వార్డులోని తాడ్‌బండ్ ఏరియాలో ఆయన పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్,కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రె స్ పార్టీని గెలిపించేందుకు హస్తం గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఉచిత బస్సు ప్రయాణం, గృహలక్ష్మి పథకం కింద ఉచిత కరెంట్, 500 గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు అమలు చేయడంతో ప్రజలకు ఎంతో మేలు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా నాయకురాళ్లు తుపాకి స్వరూప, బేగం ధనలక్ష్మి, సీతల్, అభిదా, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## మోడీ పథకాలు ఉపయోగకరంగా ఉన్నాయి

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి


శ్రీనగర్ కాలనీలో కిరణ్ అపార్టుమెంటులో జరిగిన సమావేశంలో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

యూసుఫ్‌గూడ, మార్చి 26, ప్రభాతవార్త : దేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అర్హులైన ప్రతి పేదవాడు లబ్ది పొందుతున్నాడని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధి లోని శ్రీనగర్ కాలనీ యూసుఫ్‌గూడ డివిజన్‌ల పరిధిలో వివిధ అపార్డుమెంటు వాసులను కలిశారు. స్థానిక బీజేపి నాయకులు కార్యకర్తలతో కలిసి వివిధ ప్రాంతాలలో పర్యటించారు. ఇందులో భాగంగా వెంకటగిరిలో దాదాపు 10అపార్టుమెంటులలో, కమలాపూర్ కాలనీలో శ్రీసాయిరామ్ మనోహర్ అపార్టుమెంట్లలో శ్రీనగర్ కాలనీలోని సాయికిరణ్ అపార్టుమెంటులో పర్యటించి అపార్టుమెంటులోని మహిళలు హారతులతో స్వాగతం పలికారు. అదేవిధంగా అపార్టుమెంట్లలో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో ముచ్చటించారు. ఇప్పటివరకు 10ఏళ్ళ పాటు దేశ ప్రదాని నరేంద్ర మోదీ ప్రధానిగా దేశాన్ని అన్ని రాష్ట్రాలను శాంతి యుత వాతావరణంలో ప్రజలు జీవనం సాగిస్తున్నారని రాబోయే రోజుల్లో కూడా మోదీ పాలనను ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.

## ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి


సమావేశంలో పాల్గొన్న పొదుపు సంఘాల ప్రతినిధి గుంటి మంజుల రాణి. వాటర్ వర్క్స్ డిజిఎం మహ్మద్ అబ్దుల్ హాకీం

చార్మినార్, మార్చి 26 ప్రభాతవార్త : ప్రతీ ఒక్కరూ తప్పకుండ తమ ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని పొదుపు సంఘాల ప్రతినిధి గుంటి మంజుల రాణి అన్నారు. చందూలాల్ బారాదరి జల మండలి, మమత ఎడ్యుకేషనల్ సొసైటీల సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా మంగళవారం పాతబస్తీ దూద్‌బౌలిలోని మున్నూరు కాపు భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ నీటిని వృధా చేయకుండ పొదుపు చేసుకోవాలని తెలిపారు. చందూలాల్ బారాదరి జలమండలి డిజిఎం అబ్దుల్ హాకీం మాట్లాడుతూ నీరు వృధా కాకుండ అరికట్టడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు, ఇంకుడు గంతలు పునరుద్దరణతో పాటు పలు అంశాలపై విపులంగా వివరించారు. కార్యక్రమంలో మమత ఎడ్యుకేషనల్ సొసైటీ సిఇఓ కె.సుభాష్ చంద్ర, మేనేజర్ భాను ప్రకాష్‌రెడ్డి, ఉద్యోగులు ఇబ్రహీం, ఆసిఫ్ ఖాన్‌తో పాటు జల మండలి ఉద్యోగులు పాల్గొన్నారు.

## 'జీవిఆర్ ఆత్మీయ పురస్కారాలు' ప్రదానం

చిక్కడపల్లి, మార్చి 26 ప్రభాతవార్త: జివిఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'జీవిఆర్ ఆత్మీయ పురస్కారాలు' ప్రదానం చేయబోతున్నట్టుల్ల నిర్వాహక సంస్థ అధినేత గుదిబండి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి వి.వి.రాఘవారెడ్డి వివరించారు. ఏప్రిల్ 2న చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జరిగే ఈ పురస్కారాల ప్రదానోత్సవానికి ముఖ్యఅతిథిగా విశ్రాంత ఐఏఎస్ అధికారి, ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి హాజరై అందిస్తారని, జీవిఆర్ సాహితికిరణం సౌజన్యం నిర్వహించిన 'పోస్టుకార్డు కథల పోటీ విజేతలకు నగదు పురస్కారాలు, వివి.రాఘవరెడ్డి ఆనందనిలయానికి రూ.50వేలు నగదు విరాళం అందిస్తారన్నారు. డాక్టర్ చిల్లా రాజశేఖరరెడ్డి అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో పూర్వ దక్షిణమధ్యరైల్వే జీఎం సి.రామకృష్ణ, యువకళావాహిని అధినేత లంక లక్ష్మీనారాయణ, సౌత్‌జోన్ ఆఫ్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ టాక్స్ ప్రాక్టీషనర్స్ చైర్మన్ డాక్టర్ రామరాజు శ్రీనివాసరావు, శ్రీవేదం ధార్మిక సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొండపాక కృష్ణమాచార్య, గిడుగుకాంతికృష్ణ, కె.విజయలక్ష్మి, వి.శైలజ, డాక్టర్ ఐశ్వర్య పాతపాటి తదితరులు పాల్గొంటారాన్నరు. సాంస్కృతిరంగంలో వివి.రాఘవరెడ్డికి, కళారంగంలో డి.తిరుమలేశ్వరరావు, సంగీతరంగంలో రామరాజు లక్ష్మీశ్రీనివాస్, టీవీనటి సిహెచ్.రాగిణి, నృత్యంలో నిర్మలా విశ్వేశ్వరరావు, జి.అపర్ణ ప్రసాద్, టీవీ, సినీ గీతరచయిత మౌనశ్రీమల్లిక్‌లకు జీవిఆర్ ఆత్మీయ పురస్కారాలు అందించబోతున్నట్లు వివరించారు. డాక్టర్ కె.నిర్మలా విశ్వేశ్వరరావు బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఉంటుందన్నారు.


రంగారెడ్డి జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షుడిగా వరుసగా రెండోమారు నియమితులైన దుద్దాల లక్ష్మీనారాయణను అభినందిస్తున్న బిజెపి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సిమ్హారెడ్డి


కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకుంటున్న ముప్పిడిగోపాల్

## కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో మాది ఉప కులానికి టికెట్ కెటాయించాలి : ముప్పిడి గోపాల్

కంటోన్మెంట్, మార్చి 26 ప్రభాతవార్త: కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ తనకు కెటాయించాలని కోరుతూ కాంగ్రెస్ నేత, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ ముప్పిడిగోపాల్ మంగళవారం రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ్మాకు వినతిపత్రం అందజేశారు. కంటోన్మెంట్‌లో అత్యధిక జనాభా కలిగిన మాదిగ కులానికి చెందిన తాను కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేసిన తనకు ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెనస్ టికెట్ కెటాయించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం అందరు కృషి చేయాలి

### కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్


రాగిడి లక్ష్మారెడ్డి సతీమణిని సన్మానిస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

నాచారం, మార్చి 26 ప్రభాతవార్త: మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం అందరు కష్టపడి పనిచేయాలని కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ విజ్ఞప్తి చేశారు. అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజిని, ఆయన కూతరు డా.మౌనిక నాచారం డివిజన్ కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ ను నాచారంలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రాగాడి గెలుపు కోసం అందరు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అంజలి లక్ష్మారెడ్డి, మహిళా నాయకులు ప్రీతి రెడ్డి, బాలమణి, ఆదిలక్ష్మి, సువర్ణ, కామేశ్వరి, లక్ష్మి, సుజాత, జయమ్మ, భారతమ్మ, సుజాత తధితరులు పాల్గొన్నారు.

### జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలి


బాబు జగ్జీవన్ జయంతి వేడుకల ఆహ్వానం అందజేస్తున్న దృశ్యం

అత్తాపూర్ మార్చి 26, ప్రభాతవార్త : బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాజేంద్రనగర్ సర్కిల్ మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. మంగళవారం డాక్టర్ అమరేందర్, యూనివర్సిటీ హెడ్ అండ్ ప్రొఫెసర్ డా. గోవర్ధన్‌ని రాజేంద్రనగర్ సర్కిల్ మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా ఆరంఘర్ చౌరస్తాలో ఏప్రిల్ 5న నిర్వహించే బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు హాజరు కావాలని ఆహ్వానపత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, కార్యవర్గం పచ్చ నర్సింగ్ రావు, పోయిల జీవన్ దాస్, పోతురాజు యాదయ్య, ఎడ్లకాకి సూర్యం, పంబాల రాజు, బచ్చల మహేష్, ఉన్నారు.

## తెలంగాణ మాలయోధుల వ్యవస్థాపక అధ్యక్షుడు జంగా శ్రీనివాస్


సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి తెలంగాణ మాలయోధుల వ్యవస్థాపక అధ్యక్షుడు జంగా శ్రీనివాస్

హైదరాబాద్ మార్చి 26 ప్రభాతవార్త: తెలంగాణ మాలయోధుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జంగా శ్రీనివాస్ మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి అనుమోలు రేవంత్‌రెడ్డిని కలిశారు. త్వరలో రాష్ట్రంలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం తనవంతు కృషి చేస్తానని, తమ సంఘం తరఫున రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో పర్యటించి కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం ప్రయత్నిస్తానన్నారు. ఈ కార్యక్రమం లో పార్లమెంట్ సభ్యుడు రంజిత్‌రెడ్డి తదితరులున్నారు.

## మల్కాజగిరి ఎంపీ అభ్యర్థి విజయం కోసం కార్యకర్తలు పనిచేయాలి

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 26, ప్రభాతవార్త: మల్కాజగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలందరూ కలిసికట్టుగా పనిచేయాలని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండిరమేష్ పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఈనెల 29న కూకట్‌పల్లి ఎన్‌కెఎన్‌ఆర్ గార్డెన్స్‌లో జరగనున్న పార్టీ సమావేశం సందర్భంగా మంగళవారం బాలానగర్ లోని పార్టీ కార్యాలయంలో రమేష్ ఆధ్వర్యంలో పార్టీ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ సత్యం శ్రీరంగం, ఏ,బి బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, తూము వేణు, పుష్పరెడ్డి, 9వ డివిజన్ అధ్యక్షులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రోగనిర్ధారణలో ల్యాబ్ టెక్నీషియన్‌ల పాత్ర కీలకమైంది

### డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, పరిపాలన వైద్యవిద్య సంచాలకులు డాక్టర్ వాణి

హైదరాబాద్, మార్చి 26 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ రాష్ట్రకార్యవర్గం రూపొందించిన 'కాలమాని' ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం జరిగింది. అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరినాథ్, మంచాల రవీందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, పరిపాలన వైద్యవిద్య సంచాలకులు డాక్టర్ వాణి, అకాడమిక్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ శివరామకృష్ణ ఆవిష్కరించి ప్రసంగించారు. రోగనిర్ధారణలో ల్యాబ్ టెక్నీషియన్‌ల పాత్ర కీలకమైందని, వారి సామర్థ్య నైపుణ్యాలను కొనియాడారు. ప్రజారోగయ సంచాలకులు డాక్టర్ రవీంద్రనాయక్ అసోసియేషన్ సభ్యులందరినీ అభినందిస్తూ ట్యాబ్‌టెక్నీషియన్‌ల తమ విస్తృతమైన సేవలను ప్రజారోగ్యం కోసం సమర్పించేలా ప్రస్తుతం వ్యవస్థను రూపొందించుకోవాలన్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరినాథ్, మంచాల రవీందర్ మాట్లాడుతూ ల్యాబ్ టెక్నీషియన్‌లపై తీవ్రమైన పనిభారం ఉందని, అయినప్పటికీ చాలా సమర్ధవంతంగా ల్యాబ్‌టెక్నీషియన్‌లు తుతమ సేవలను అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కార్యదర్శి రమేశ్, ఉపాధ్యక్షుడు పురుషోత్తమ్, ప్రవీణ్, బసప్ప, కార్యవర్గసభ్యులు భాస్కర్, కౌసర ఉన్నీసా, ముజీబ్, శ్రీనివాస్, నరసయ్య, రత్నమాల, కవిత, విజయభాస్కర్, శ్రీనాథ్, జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## 29నుంచి 31వరకు బిఎంఎస్ జాతీయ సమావేశాలు

### ఆలిండియా జనరల్ సెక్రెటరీ రవీంద్రన్ హింటే



సమావేశంలో మాట్లాడుతున్న రవీంద్రన్ మింటే, శ్రీనివాస్ తదితరులు

హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త: భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) జాతీయ కార్యవర్గ సమావేశాలు ఈనెల 29నుంచి 31వరకు రాష్ట్రీయ విద్యా కేంద్రం అన్నోజిగూడ ఘట్కేసర్‌లో జరగనున్నట్లు బిఎంఎస్ ఆలిండియా జనరల్ సెక్రటరీ రవీంద్రన్ హింటే తెలిపారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్రఅధ్యక్షులు కలాల్ శ్రీనివాస్‌తో కలిసి మాట్లాడారు. మూడురోజులపాటు జరిగే ఈసమావేశాలకు దేశవ్యాప్తంగా ఉన్నటువంటి అసంఘటిత సంఘాలకు చెందిదిన 44 ఫెడరేషన్‌ల నుంచి దాదాపు 150మంది ప్రతినిధులు పాల్గొంటున్నారన్నారు. దేశ వ్యాప్తంగా ఎక్కడ అన్యాయాలు, అత్యాచారం జరుగుతుందో అక్కడ బిఎంఎస్ పని చేస్తుందన్నారు. కనీసవేతనాల చట్టం అమలు చేయాలని జిల్లా కార్యాలయం నుంచి ప్రధాన మంత్రి కార్యాలయం వరకు వినతిపత్రాలు అందజేసామని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు కలాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆసంఘటిత కార్మికులకు ఈపిఎఫ్ పెన్షన్ 5వేల ఇవ్వాలని బిఎంఎస్ డిమాండ్ చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రటరీ రామిరెడ్డి, ఉపాధ్యక్షులు జి.రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో రంజిత్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తాం


ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛాలిస్తున్న రాష్ట్ర డైరీ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్, పిసిసి ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి

నార్సింగి, మార్చి 26 ప్రభాతవార్త : వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తామమని రాష్ట్ర డైరీ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్, పిసిసి ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం ఎంపి అభ్యర్థి రంజిత్‌రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పుష్పగుచ్చాలిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరునూరైనా చేవెళ్లను హస్తగతం చేసుకొని తీరుతామన్నారు. 100.రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన పట్ల రాష్ట్ర ప్రజలంతా ఆనందంగా ఉన్నారని, 6.గ్యారెంటీలకు చాలా మంది ఆకర్షితులయ్యారన్నారు. ఇరత పార్టీలలోని నాయకులు, కార్యకర్తలు సైతం కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పని చేసేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. సమిష్టిగా పని చేసి రంజిత్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకొస్తామని స్పష్టం చేశారు.

## 30 కిలోల గంజాయి పట్టివేత



అత్తాపూర్ మార్చి 26, ప్రభాతవార్త : రాజేంద్రనగర్‌లో గంజాయి స్మగ్లింగ్ ముఠా గుట్టును రట్టు చేసింది. రూ.11 లక్షల విలువ చేసే 30 కేజీల గంజాయి సీజ్ చేసింది. పోలీసులు వివరాల ప్రకారం.. గంజాయిని బ్రౌన్ కలర్ ప్యాకెట్స్‌లో ప్యాకింగ్ చేసి ఆటోలో దాచి స్మగ్లింగ్ చేస్తున్నట్లు గుర్తించి గంజాయి తరలిస్తున్న ఇద్దరిని అరెస్టు చేయగా.. మరొకరు పరారీ ఉన్నట్లు తెలిపారు. పాతబస్తీకి చెందిన మహ్మద్ ఆయాన్, మహ్మద్ మొయినుద్దీన్, దీపక్ పటేల్‌లు భద్రాచలంలో కొనుగోలు చేసి సుమారు 30 కేజీల గంజాయిని ఆటో ట్రాలీలో హైదరాబాద్‌కు స్మగ్లింగ్ చేస్తున్నట్లు తెలిపారు. దీపక్ పాటిల్ స్నేహితుడు మొయినుద్దీన్ కలిసి పోలీసులకు చిక్కకుండా బైక్‌పై పెట్రోలింగ్ చేశారు. దీంతో విశ్వసనీయ సమాచారం మేరకు రాజేంద్రనగర్ ఎస్‌ఓటి బృందం అక్కడ మాటూ వేసి పట్టుకున్నారు. చిన్న చిన్న ప్యాకెట్స్‌లో గంజా యి ప్యాకింగ్ చేసి హైదరాబాద్‌లో విద్యార్థులకు విక్రస్తున్నట్లు తెలిసింది. నిందితుల నుంచి 30 కేజీల గంజాయి, ఆటో, బైక్‌తో పాటు 2 మొబైల్ సీజ్ చేసి కేసు నమోదు చేశారు.

## వచ్చే ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను ఓడించాలి సిపిఐ డిమాండ్


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ నేత కాంపల్లి శ్రీనివాస్ తదితరులు

అడ్డగుట్ట, మార్చి 26 ప్రభాతవార్త: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు దేశానికి ప్రమాదకరమని, ఆ పార్టీలను చిత్తుగా ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని సికింద్రాబాద్ సిపిఐ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం అడ్డగుట్టలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 10 యేండ్లలో కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీలు అధికారంలో ఉన్నప్పటికి ప్రజలకు ఒరుగపెట్టింది ఏమిలేదని ఆరోపించారు. ఏప్రిల్‌లో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను చిత్తుగా ఓడించలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు శ్రీహరి, గౌరి నాగరాజు, గవ్వల మల్లేశ్, యాకూబ్, హుస్సేన్, రవికాంత్, దేవేందర్, వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణల పేరుతో వీధివ్యాపారులను ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు తప్పవు

### కుత్బుల్లాపూర్ శాసన సభ్యులు కె.పి.వివేకానంద్


వీధివ్యాపారులకు గుర్తింపు కార్డులు అందజేస్తాం: గాజులరామారం ఉపకమిషనర్ మల్లారెడ్డి

కుత్బుల్లాపూర్, మార్చి 26 ప్రభాతవార్త: ఆక్రమణల పేరుతో పొట్టకూటికోసం రోడ్లపై వ్యాపారాలు చేసుకునే వారిని ఇబ్బందులకు గురిచేస్తే కఠినచర్యలు తప్పవని కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ హెచ్చరించారు. షాపూర్‌నగర్‌లోని కూరగాయల మార్కెట్‌వద్ద వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిపై మున్సిపల్ అధికారులు విచక్షణారహితంగా తొలగించడంపై ఆయన కార్పొరేటర్ రావుల శేషగిరిరావు, పుప్పాల బాస్కర్‌తో కలిసి మంగళవారం గాజులరామారం సర్కిల్ ఉపకమిషనర్ మల్లారెడ్డిని కలిసి వివరాలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా మున్సిపల్ కార్యాలయ ఆవరణలో వీధివ్యాపారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కూరగాయల మార్కెట్లో జరిగిన సంఘటనపై తక్షణం చర్యలు చేపట్టి కూల్చివేతలకు పాల్పడిన అధికారులు, సిబ్బందిపై చర్యలు చేపట్టకపోతే ఆందోళన ఉద్భృతంకాక తప్పదని హెచ్చరించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ రావుల శేషగిరిరావు, షాపూర్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు పుప్పాల బాస్కర్, వీధిదీపాల సంఘ రాష్ట్ర అధ్యక్షులు రంగ శాలివాన్, కార్మిక సంఘ అధ్యక్షులు నందు గుప్తా లతోపాటు మార్కెట్ కమిటీ ప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొని ఆందోళన నిర్వహించారు.

షాపూర్‌నగర్ మార్కెట్ ఆవరణలో తోపుడుబళ్ల వ్యాపారులకు గుర్తింపు కార్డులను అందించి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తగుచర్యలు చేపడతామని గాజులరమారం ఉపకమిషనర్ మల్లారెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోనకు స్పందించిన ఉపకమిషనర్ మల్లారెడ్డి వీధివ్యా పారులకు పూర్తి గుర్తింపుకార్డులు అందజేయడంతో పాటు క్రమశిక్షణతో వ్యాపారాలను నిర్వహించుకునే విధంగా తగు కార్యాచరణ రూపొందించి వ్యాపారులకు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపడతామని హామీఇచ్చారు.

## రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు పవిత్రమైంది


బంజారనగర్‌లో ఇఫ్తార్ విందులో పాల్గొన్న గ్రేటర్ మాజీ ఉపమేయర్ బోరబండ కార్పోరేటర్ బాబాఫసియుద్దీన్

యూసఫ్‌గూడ, మార్చి 26, ప్రభాత వార్త : రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఎంతో నిష్ఠ నియమాలతో ఉపవాస దీక్షలు ఉండటం జరుగుతుందని గ్రేటర్ హైదరాబాద్ మాజీ ఉప మేయర్, బోరబండ కార్పోరేటర్ బాబాఫసియుద్దీన్ అన్నారు. బోరబండ డివిజన్ బంజార నగర్‌లో కదీర్, మొసిన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో బాబా ఫసియుద్దీన్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో బోరబండ డివిజన్ కాంగ్రెస్ నాయకులు అశోక్, నర్సింహా, మహేష్ కాసుల, ఇమ్రాన్, ఖయ్యూం పాల్గొన్నారు.

### బోరబండ సైట్ 3లో వాహనాలను తనిఖీ చేస్తున్న డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్ భూపాల్ గౌడ్



యూసుఫ్‌గూడ, మార్చి 26, ప్రభాతవార్త : బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రధాన కూడలి వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు. బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో సైట్ 3లో పోలీస్ డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్ భూపాల్ గౌడ్ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సరియైన పత్రాలు లేని వాహనాలను నడిపే వారిని అదుపులోకి తీసుకున్నారు.

## గాంధీనగర్ డివిజన్‌లో సీవరేజ్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

### కార్పొరేటర్ పావనీ వినయకుమార్


పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పావనీ వినయకుమార్

చిక్కడపల్లి, మార్చి 26 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లో సీవరేజ్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ అన్నారు. మంగళవారం డివిజన్‌లోని వివి.గిరినగర్ బస్తీలో సీవరేజ్ సమస్యలపై స్థానికులు చేసిన ఫిర్యాదు మేరకు ఈ ప్రాంతంలో పర్యటించి పరిశీలించారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని బోర్డుమేనేజర్ కృష్ణమోహన్‌కు సూచించారు. సీవరేజ్ సిబ్బంది పనులు ప్రారంభించి, స్తంభించిన పైప్‌లైన్ వ్యవస్థను పగిలిన సీవరేజ్‌లైన్‌ను పునరుద్దరించి మరమ్మత్తులు చేపట్టారు. ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టి సమస్యను పరిష్కరించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. కార్పొరేటర్‌తో పాటు బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్, నాయకులు ఎం.ఉమేశ్, సాయికుమార్, బస్తీ వాసులు శ్రీనివాస్, సాయికృష్ణ, శాంతికుమార్, సాయి, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామ శివారులో ఏర్పాటు చేసిన ఆయిల్ మిల్లు

## ఆయిల్ మిల్లు నుంచి గ్రామాన్ని రక్షించాలి

**బెజ్జంకి, మార్చి 26, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గుగ్గిళ్ల గ్రామ శివారులో ఉన్న ఓ ప్రైవేటు అయిల్ మిల్లు ఫ్యాక్టరీ నుంచి గ్రామాన్ని రక్షించాలని అ గ్రామ మాజీ సర్పర్ చెప్యాల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. గ్రామం నుంచి రాజీవ్ రహదారికి మండల అనుసంధానంగా ఉన్న ప్రధాన రహదారికి అనుకొని అయిల్ మిల్లు ఉండడంతో మిల్లు నుంచి వెలుబడే దుర్వాసాన వలన రాకపోకలకు ఇబ్బందిగా మారుతుందన్నారు. అలాగే ఫ్యాక్టరీ నుంచి విడుదలయ్యే వ్యర్థ రసాయనాలు గ్రామంలో గల చెరువుల కలవడంతో చెరువు నీరు కలుషితమై చెరువులోని చేపలు చనిపోవడమే కాకుండా అ నీరు తాగిన పశువులు అనేక రోగాల పాలవుతున్నాయని తెలిపారు. వెంటనే సంబంధిత అధికారులు ఫ్యాక్టరీ నుంచి వెలుబడే దుర్వాసన, కలషిత రసాయనాలను నియంత్రిచేలా చర్యలు తీసుకోని గ్రామాన్ని రక్షించాలని అయన డిమాండ్ చేశారు.

## సిఎం సమావేశంలో మండల అధ్యక్షుడు అశోక్

**చౌడపూర్ మార్చి26,ప్రభాతవార్త :**
రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చేవెళ్ల అభ్యర్థి రంజిత్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో పార్లమెంట్ పరిధిలోని ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చౌడపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్పటి అశోక్ కుమార్ కలిశారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎంపి అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు.

## తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన ఎంపిటిసి

**యాచారం మార్చి26,ప్రభాతవార్త :**
యాచారం మండల పరిధిలోని మొండి గౌరెల్లి గ్రామంలో ఉన్న 19,68, 127 అస్సైన్డ్‌మెంట్ సర్వే నెంబరు భూమిని ప్రభు త్వం తీసుకుంటుందని వివిధ పత్రికలలో వచ్చిన విషయాన్ని తెలుసుకున్న ఎంపిటిసి తాండ్ర లక్ష్మమ్మ మంగళవారం గ్రామ స్థులతో కలిసి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా ఎలాంటి పరిస్థితిలో భూములు ఇచ్చేది లేదని ముందు పొజిషన్‌లో ఉన్న వారికి పట్టా పాస్ బుక్‌లు ఇయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్, మొండి గౌరెల్లి మాజీ ఉప సర్పంచ్ మేకల యాదగిరి రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు రవీందర్, బిజెపి సీనియర్ నాయకులు కుంచరపు సందీప్ రెడ్డి, కుంచరపు రాజవర్ధన్ రెడ్డి, కట్టెల నర్సింహ, బూత్ అధ్యక్షుడు గుడాల వెంకటేష్, తదితరులు ఉన్నారు.

## సకాలంలో రుణాలు బకాయిలు చెల్లించాలి

### -చైర్మన్ తోటి రెడ్డి రాజేందర్ రెడ్డి

**యాచారం మార్చి26,ప్రభాతవార్త :**
యాచారం మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం మంగళవారం చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సీఈఓ నాగరాజు అధ్యక్ష తన నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... సొంత భవనం జి ప్లస్ వన్, సంఘంలో విలీనమైన మూడు సం ఘాల సభ్యత్వంతో కలిగిన 100 మెట్రిక్ టన్నుల గోదాం కలిగి ఉన్నదని చెప్పారు. భవిష్యత్తులో సొంత భవనం నుంచి ఎరువులు విత్తనాలు క్రిమి సహకార మందులు కామర్స్ సర్వీసెస్ సెంటర్ గోదాం నుండి అందజేయనున్నట్లు పేర్కొన్నారు. అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మరిన్ని మెరు గైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కారింగు యాదయ్య, డైరెక్టర్లు పురు షోత్తం రెడ్డి, మక్కపల్లి స్వరూప శ్రీనివాస్, మద్దెల శశికళ, కంబాల పల్లి మల్లారెడ్డి, కొండాపురం కలమ్మ, ఆంబోజు లక్ష్మయ్య, తది తరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 26,(ప్రభాతవార్త):**
గ్రామాల్లో గల ఉపాధి హామీ కూలీల సమస్యలను కేంద్ర ప్రభు త్వం పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికెఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య అన్నా రు. మంగళవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని వనంపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. కూలీలకు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు. కూలీ విదానం అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం పెరుగుతున్న నిత్యవసర వస్తుల ధరలు ఆకాశానంటుతున్నాయయని ఆయన అన్నారు. పెరుతున్న ధరలకు అనుగునంగ కూలీలకు కొలతల తో సంబంధం లేకుండ రోజుకు రూ. 600లు చెల్లించాలని పెర్కోన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వెంకటేష్, కృష్ణ, రాజు, అనంతయ్య, యాదయ్య, రమేష్, త దితరులు పాల్గొన్నారు.

## ఆనందంతోనే చదువు, ఉద్యోగాల్లో రాణింపు




సదస్సులో మాట్లాడుతున్న మానసిక వ్యక్తిత్వ వికాస నిపుణులు శ్రీనివాస్‌రావు

**ఘట్‌కేసర్, మార్చి 26, ప్రభాతవార్త:**
ఆనందంగా ఉన్న వారు అనారోగ్యాల నుంచి తొందరగా కోలుకుంటారని అడ్వాన్స్ సైకలాజికల్ సర్వీసెస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా గ్రేటర్ హైదరాబాద్ గౌరవ అధ్యక్షులు, ఏయూ అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ మహిపతి శ్రీనివాస్‌రావు అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో మంగళవారం ఇంటర్నేషనల్ హ్యాపినెస్ డే సందర్భంగా సైన్స్ ఆఫ్ హ్యాపినెస్ సదస్సు నిర్వహించారు. అడ్వాన్స్ సైకలాజికల్ సర్వీసెస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, అనురాగ్ విశ్వవిద్యాలయ ం సంయుక్తంగా ఏర్పాటు చేసిన సదసుస్లఓ కోఠి మహిళా యూనివర్సిటీ సహాయ ప్రొఫెసర్ డాక్టర్ వినిత ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. సంతోషంగా ఉంటే పాజిటివ్ ఎమోషన్స్‌తో ఉండాలని, ప్రొడక్టివ్ ఎంగేజ్‌మెంట్ మంచి మానవ సంబంధాలు కల్గి ఉండాలని, తాత్కాలిక ఆనందలా జోలికి వెళ్లకుండా జీవిత విజయాల వైపు కృషి చేసినప్పుడు ఆనందం ఉంటుందన్నారు. మహిపతి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ సంతోషంగా ఉన్న వారు జీవితంలో విజయాలు సొంతం చేసుకుంటున్నారని, స్నేహితులు సహితం ఉంటారని, శారీరకంగా మానసికంగా ఆనందంగా ఉండటంతో ఎక్కువ కాలం జీవిస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఫార్మసీ డీన్ డాక్టర్ వసుధ భక్షి, కార్యక్రమ సదస్సు సమన్వయకర్తలు కృష్ణప్రసాద్, సునంద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం తైబజార్ వేలానికి ఒక్కరు రాలే

**ఇబ్రహీంపట్నం, మార్చి 26, ప్రభాతవార్త:**
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో తైబజార్ వేలానికి మున్సిపల్ పాలకవర్గం నోటిఫికేషన్ విడుదల చేసింది. వేలానికి ప్రజలు ఒక్కరు కూడ ఆసక్తి చూపకపోవడంతో ఇప్పటికి మూడు సార్లు వేలాన్ని మున్సిపల్ అధికారులు వాయిదా వేసుకుంటూ వచ్చారు. కొత్తగా ఈ నెల 30న మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు తైబజార్ వేలాన్ని నిర్వహిస్తున్నట్లు అధికారులు మరోసారి నోటిఫికేషన్ విడుదల చేసారు.

# 29న బిఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

**సిద్దిపేట రూరల్, మార్చి 26, ప్రభాతవార్త :**
లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా ఈనెల 29న సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ భవన్‌లో మధ్యాహ్నం 12 గంటలకు కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుందని అ పార్టీ శ్రేణులు మారెడ్డి రవీందర్‌రెడ్డి, కడవెర్గు రాజనర్సు, పాల సాయిరాంలు తెలిపారు. మంళవారం వారు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఉమ్మడి జిల్లా ప్రజలకు సుపరిచితుడు, ఉన్నత విద్య వంతుడు వెంకట్రామ్‌రెడ్డికి బిఆర్ఎస్ టికెట్ కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గతంలో మాదిరిగానే లోక్ సభ ఎన్నికల్లో మెదక్ పార్లమెంటు స్థానంలో బిఆర్ఎస్ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. వంద రోజుల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం అరోపణలకే పరిమితమైందన్నారు. కాంగ్రెస్ అసమర్థపాలనపై ప్రజల్లో చర్చ మొదలైందని తెలిపారు. కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు, మెదక్ పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామ్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు. కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో నాయకులు మెరుగు మహేష్, జాప శ్రీకాంత్‌రెడ్డి, మోయిజ్, మోహన్‌లాల్, వజీర్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

# శ్రీవిద్యాధరి క్షేత్ర సముదాయంలో చంద్రమౌళీశ్వర విగ్రహ ప్రతిష్ట

**వర్గల్, మార్చి 26 ప్రభాతవార్త :** తెలంగాణ జిల్లాల్లో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం, ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న వర్గల్ శ్రీవిద్యాధరి ఆలయ సముదాయం లో మరో క్షేత్ర నిర్మాణానికి ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి వేదపండితుల మంత్రో శ్చరణలమధ్య మంగళవారం అంకురార్పణ చేశారు. ఎంతో మహత్యం కలిగిన ఆధ్యాత్మిక సంపన్నుల పుణ్య పాదంతో పునీతమైన శంభుగిరి సిగలో శ్రీ పరివార సమేత చంద్రమౌళీశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవానికి శ్రీక్షేత్రం పీఠాధిపతి శ్రీమధుసూదనానంద స్వామీజీ పర్యవేక్షణలో శ్రీకారం చుట్టగా, అనంతరం గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్య ప్రాశనం, రక్షాబంధనం, దీక్షా ధారణం, రుత్విగ్వరణం, యాగశాల ప్రవేశం, శాలాసంస్కారం, వాస్తు, యోగిని, క్షేత్రపాలక, నవగ్రహ, సర్వతోభద్ర, లింగతోభద్ర మంటపదేవతా ఆవాహన ఉపచార పూజలు, వాస్తు పర్యగ్ని కర ణం, కుండ సంస్కారం, అగ్ని ప్రతిష్ట, ఆవాహిత దేవతా హవనములు, జలాధివాసము, నీరాజనం, మంత్రపుష్పము తదితర కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయానికి భక్తులు విశేష సంఖ్యలో తరలిరాగా, లోక కళ్యాణార్థం శ్రీచంద్రమౌళీశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక చైర్మన్ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి పేర్కొన్నారు. మూడు రోజులపాటు నిర్వహించే ఈ మహాపుణ్య కార్యం లో శ్రీగురు మదనానంద పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామీజీ పాల్గొననున్నట్లు తెలిపారు. కంచి పీఠాధిపతి శ్రీవిజయేంద్ర సరస్వతి ఆశీస్సు లతో బ్రహ్మశ్రీ తాటిపాముల నరసింహమూర్తి, బ్రహ్మశ్రీ తీగవరపు బాల ఉమామహేశ్వరశర్మల వైదిక నిర్వహణలో ఈ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.



పూజలు చేస్తున్న శ్రీక్షేత్రం పీఠాధిపతి మధుసూదనానంద స్వామీజీ

# కొత్తపల్లిలో ప్రారంభమైన 'ఆంజనేయస్వామి విగ్రహా పునఃప్రతిష్టాపన'

**రాయపోల్ మార్చి 26 ప్రభాతవార్త :**
రాయపోల్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి పునఃప్రతిష్ట శివ పంచాయతన నవగ్రహ ప్రతిష్టా మహోత్సవం అంగరంగా వైభవంగా మంగళవారం ప్రారంభమైంది. ఉదయం నుండే వేదపండితులు శంకర్ శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, ఋత్విక్ వరణం, అఖండ దీపస్థాపన, మాతృకా, వాస్తు క్షేత్రపాలక, నవగ్రహా, సర్వతోభద్ర మంటప స్థాపనం, కలశస్థాపన, అగ్నిప్రతిష్టా కార్యక్రమాలు, సాయంత్రం జలాదావాసం, దేవతాపూజ, మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం ఆవాహితదేవత పూజా, ప్రతిష్టామూర్తులకు ఆభిషేకం, ఆవాహిత దేవత హోమాలు, మంగళహారతి, మంత్ర పుష్పం, ధాన్యాధివాసం పుష్పాధివాసం, శయ్యాధావాసం, మంగళహారతి, తీర్థప్రసాదవితరణ కార్యక్రమాలు, గురువారం గర్తసంస్కారము నవరత్నస్థాపనంతో సుముహూర్తన యంత్ర ప్రతి ప్రతిష్టాపన, కళాస్యాసము ప్రాణ ప్రతిష్టా ప్రతిష్టాంగహోమం, బలిప్రధానము, పూర్ణాహుతి, మహ ఆశీర్వచనం, ఋత్విక్ సన్మానంకార్యక్రమాలు నిర్వహించున్నట్లు శంకర్ శర్మ తెలిపారు. అలాగే మూడురోజులపాటు హాయుమాన్ కమిటీ ఆధ్వర్యంలో ఆన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు హానుమాన్ దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు.



ఆంజనేయస్వామి విగ్రహా పునఃప్రతిష్టాపనకు ముస్తాబైన దేవాలయం



ఆంజనేయస్వామి విగ్రహా పునఃప్రతిష్టాపనకు పూజలు చేస్తున్న దృశ్యం

## నేడు ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

**ఇబ్రహీంపట్నం, మార్చి 26, ప్రభాతవార్త:** నేడు ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.ప్రభూ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఝాబ్ మేళాను నవతా రోడ్డు ట్రాన్స్ పోర్టు ఆర్గనేజే షన్, ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో డిగ్రీ ప్రథమ, ద్వితియ, ఇంటర్ విద్యార్థులు అదేవిదంగా డిగ్రీలో ఉత్తీర్ణులైన వారు పాల్గొనవచ్చని చెప్పారు. ఆర్హులైన వారు రెజ్యూమ్, పదవ, ఇంటర్ మెమోతో పాటు అన్ని సర్టిఫికేట్లు వెంట తెచర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ స్కిల్ అండ్ నాలెడ్జ్‌సెంటర్ కొ-ఆర్డినేటర్ డా॥ పి. విజయలక్ష్మి, కెరియర్ డెవలప్‌మెంట్ సెల్ కొ-ఆర్డినేటర్ డి॥పి.రజిత సంయుక్తంగా నిర్వహించను న్నారు. రిజిస్ట్రేషన్, ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 9010912527, 93810 65920, 9100205245 ను సంప్రదించాలని తెలిపారు.

## రైతులు తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లించాలి

### -ఎరువుల పంపిణీలో సంఘ సభ్యులకు మొదటి ప్రాధాన్యత

### -పిఏసిఎస్ చైర్మన్ లక్ష్మారెడ్డి

**పెద్దేముల్, మార్చి 26, ప్రభాతవార్త:**
రైతులు తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లిస్తేనే సంఘం అభివృద్ధి చెందుతుందని పీఏసిఎస్ చైర్మెన్‌పి.లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం పెద్దేముల్ మండలం తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మహజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మెన్ పి.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రైతుల అభివృద్ధి కోసం త్వరలో రూ. 2 కోట్ల దీర్ఘకాలిక రుణాలను అందిస్తామనిఅన్నారు. ఎకరాల ప్రకారం రైతులకు ఎరువులను పంపిణీ చేస్తామని, ఎరువుల పంపిణీలో సంఘ సభ్యులకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తామని అన్నారు. రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తే ఎరువులు, మందు లు రైతులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామనిఅన్నారు. ఈ కార్య క్రమంలో సీఈఓ రాజమౌళి, యంపిటిసి శంకర్, సొసైటి వైస్‌చైర్మెన్ అంజయ్య, డైరెక్టర్లు రహీం, శంకర్, శ్రీరామ్, సుక్కమ్మ, మాజీ చైర్మెన్ నారాయన్‌గౌడ్, రైతులు మట్ట శ్రీనివా స్, చంద్రశేఖర్, శేఖర్‌రెడ్డి, అంజయ్య, సొసైటి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నులు సక్రమంగా వసూలు చేయాలి

**ఘట్‌కేసర్, మార్చి 26, ప్రభాతవార్త:**
దోమలు, కుక్కల బెడద నివారణకు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఆయన గ్రామప్రత్యేకాధికారి బి.నందకిషోర్‌తో కలిసి సమస్యలపై సమీక్ష జరిపారు. కుక్కల బెడదతో గ్రామంలో పిల్లలు భయబ్రాంతులకు గురువుతున్నారని, దోమల కాటు వల్ల అనారోగ్యం పాలవుతున్నారని ఈసమస్య పరిష్కా రానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు త్వరలో ఫిర్యాదు చేస్తామన్నారు. గ్రామంలో ఏలాంటి అనుమతి లేకుండా నిర్మాణాలు చేస్తున్నారని అక్రమ కట్టడాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఇంటి పన్నులు సక్రమంగా వసూలు చేయాలని సూచించారు. ఈసమావేశంలో సహకార సంఘం డైరెక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి, నాయకులు రాచకట్ల శ్రీశైలం, కొమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, రాములు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మాపూర్ గ్రామపంచాయతీని సందర్శించిన డిపిఓ వెంకయ్య

**శామీర్‌పేట, మార్చి 26,ప్రభాతవార్త :** లక్ష్మాపూర్ గ్రామపంచాయతీని మేడ్చల్ జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య సందర్శించి రికార్డులను పరిశీ లించి తనిఖీ చేశారు. మంగళవారం మూడుచింతలపల్లి మండలం లోని లక్ష్మాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆయన సందర్శించి రికార్డులను, గ్రామపంచాయతీ పనితీరును ఆయన పరిశీలించారు. దీనిలో లక్ష్మాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి శోభారాణి, సిబ్బంది పాల్గొన్నారు

## నేడు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**ఇబ్రహీంపట్నం, మార్చి 26, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం లయన్స క్లబ్ ఆధ్వర్యంలో, ఇషా ఆసుపత్రి సౌజన్యంలో నేడు ఇబ్రహీంపట్నంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుకార్యదర్శులు లయన్ ఇందూరి శ్రీనివాస్, కె.వి రమేష్ రాజులు తెలిపారు. ఈ శిబి రంలో కార్యన్సర్, షుగర్, కంటి పరిక్షలు, దంత పరిక్షలు నిర్వహి స్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ లయన్ కె. హరీష్ రెడ్డి, విడిజి 1 వి.కృష్ణ ప్రసాద్, విడిజి2 ఇన్నారెడ్డి, ఆర్సి శ్యాంప్రసాద్‌లు హజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## నాయకుల అభిప్రాయం మేరకే చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్‌ను ఎంపిక చేస్తాం

### -చేవెళ్ళ నియోజకవర్గ ఇంచార్జి బీంభరత్ వెల్లడి

**చేవెళ్ళ, మార్చి 26, ప్రభాతవార్త**
సీనియర్ నాయకుల అభిప్రాయం మెరకే చేవెళ్ల మార్కెట్ కమిటి చైర్మన్‌ను ఎంపిక చేస్తామని చేవెళ్ళ నియోజకవర్గ ఇంచార్జి బీంభరత్ వెల్లడించారు. చేవెళ్ల మండలంలోని ప్రతి ఒక్క నాయకులను సంప్ర దింనిత తరువాతనే నామినేటేడ్ పదవులకు ఎంపిక చేయడం జరుగు తుందన్నారు. చేవెళ్ల మండంలో నాయకుల, కార్యకర్తల సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకుంటామన్నారు. చేవెళ్ల కాంగ్రేస్ పార్టీలో ఉన్న అసమ్మతిని తోలగిస్తామన్నారు. కాంగ్రేస్ పార్టీ నాయకులందరు ఒక కుంటుంబమని, కుటుంబంలో అలుగడం సర్వసాదారణమని, ప్రతి ఒక్క రికి న్యాయం చేయాల్సి బాద్యత నాపై ఉందన్నారు. పార్టీకి పని చేసిన కార్యకర్తలకు, నాయకులకు న్యాయం చేస్తామన్నారు. ఎవరు ఎ పదవికి అర్హులుగా ఉన్నారో వారికి అ పదవులను అప్పగింస్తామన్నారు. కాంగ్రేస్ పార్టీకి పనిచేసిన నాయకులకు తగిన ప్రాధాన్యతను కల్పిస్తామన్నారు.

## స్వచ్ఛంద పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయురాలు నీలవేణి

**షాద్‌నగర్, మార్చి 26, (ప్రభాతవార్త) :** ఫరూఖ్‌నగర్ మండలం రాయి కల్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్, తెలుగు ఉపాధ్యాయురాలుగా నీలవేణి మంగళవారం స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రధా నోపాధ్యాయురాలు జయమ్మ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయు డు కృష్ణయ్య, ఉపాధ్యాయుల బృందం విద్యార్థిని విద్యార్థులు నీలవేణి మేడం అందించిన సేవలను కొనియాడారు. పాఠశాలలో మేడం అందిం చిన సేవలు, వారితో ఉన్న అనుబంధాన్ని ఆత్మీయతను తలుచుకొని అందరు భావోద్వేగానికి లోనయ్యారు. వృత్తి ధర్మాన్ని నిబద్దతతో, అంకి తభావంతో అందరిలో స్పూర్తిని నింపిన ఉత్తమ ఉపాధ్యాయురాలు నీలవేణి మేడం అని వారు కొనియాడారు. ఆమె శేషజీవితం దైవచింతనతో, ఆధ్యాత్మిక సాధనతో ఆనందమయంగా కొనసాగాలని హృదయ పూర్వకంగా కోరుకుంటూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయమ్మ, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయురాలు నీల వేణికి వీడ్కోలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృం దం, విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సురక్షితమైన నిబద్ధతను చాటి చెబుతుంది

శామిర్‌పేట మార్చి26,ప్రభాతవార్త : 100శాతం సహజమైన చర్యను అందించే ఫ్లోర్ క్లీనర్ ఐటిసి నిమాయిల్, పెంపుడు జంతువులు, పిల్లలకు గచ్చు సురక్షితంగా ,పరిశుభ్రంగా ఉందని నిర్ధారిస్తుంది. అతిపెద్ద ఫెస్టివల్ హైదరాబాద్ ఎడిషన్ కోసం ఇప్పుడు పెట్ ఫెడ్‌తో భాగస్వామ్యాన్ని కలిగి ఉంది. ఈ భాగస్వామ్యం ఐటిసి నిమాయిల్ సురక్షితమైన గచ్చును అందించడంలో అంకితభావాన్ని నిబద్ధతను చాటి చెబుతుందని వెల్లడించింది.

## ఆర్టీసి బస్సుల సంఖ్య పెంచి పాత రుట్‌లను పునరుద్ధరించాలి

### -స్వచ్ఛంద సేవకర్త ప్రొద్దుటూరు రవీందర్ గుప్తా

**యాచారం మార్చి26,ప్రభాతవార్త :**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బస్సుల సంఖ్య పెంచి పాత రూట్‌లో బస్సుల రవాణా పునరుద్ధరించాలని స్వచ్ఛంద సేవకర్త పొద్దుటూరు రవీంద్ర గుప్తా ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్‌ను కోరారు. మంగళవారం ఇబ్రహీం పట్నం ఆర్టిసి మేనేజర్‌కు వినతి పత్రం అందజేసిన అనంతరం మాట్లాడారు...38 సర్వీస్ తాటి పర్తి నుంచి ఇబ్రహీంపట్నం వరకు నడుపుతున్నారు. ఈ బస్సుని తాడిపర్తి -ఉమెన్స్ కాలేజ్, ఉమెన్స్ కాలేజ్-తాటిపర్తి మార్చగల రని,1 ముద్వేని జెబిఎస్ సర్వీస్ ముద్వేని సంతోష్ నగర్, సంతోష్ నగర్ ముద్వేని వరకు సెటిల్ బస్సు నడపగలరని కోరారు. సెలవు రోజులో యాధావిధిగా నడపాలని 49 సర్వీస్ ఎంజీబిఎస్ నానక్‌నగర్ వరకు ఉన్న బస్సు తాటిపర్తి నైట్ హల్ట్‌గా ప్రతి ట్రిప్ మార్చగలరని 1 గంటల నుండి ఇబ్రహీం పట్నం తాటిపర్తి ఎంజిబిఎస్, మరియు 5 గంటలకు ఎంజిబిఎస్ తాడిపర్తి వరకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. ఇబ్రహీం పట్నం నుండి దొడ్లపాడు పువ్వు బస్సు తక్కలపల్లి గ్రామానికి వచ్చే విధంగా చూడగలరని 6 : 30 సంతోష్ నగర్ నుండి మేడిపల్లి ,ఆమనగల్ సెటిల్ బస్ సౌకర్యం కల్పించాలని వయా ఇబ్రహీంప్నటం, యాచారం మల్కీజీగూడ ,నక్కర్త మేడిపల్లి పల్లె చెల్క తండా, సరికొండ, ముద్వేల్ గౌరారం, శెట్టిపల్లి, ఆకుతోట పల్లి, ఆమనగల్ ఈ రూట్‌లో ఆమనగల్ బస్సు సౌకర్యం లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. యాచారం నుంచి కందు కూరు పోవుటకు సరైన బస్సుల సౌకర్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. యాచారం కందుకూ సెటిల్ బస్సు సౌకర్యం కల్పించగలరని మేము కోరిన రూట్లో బస్సు సౌకర్యం లేక ప్రజ లు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కావున బస్సు సౌ కర్యం కల్పించాలని కోరారు..

## బిఎల్‌వి సెట్‌కు 30 వరకు గడువు పొడిగింపు

**మొయినాబాద్, మార్చి 26 ప్రభాతవార్త:**
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలలో 2024 25 విద్యా సంవత్సరానికి గాను 6, 7, 8, 9 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు నిర్వహించే బిఎల్‌వి సెట్‌కు దరఖాస్తు చేసుకునే వారికి గడువు ఈ నెల 30 వరకు పొడిగించినట్లు శంకర్‌పల్లి సాంఘిక సంక్షేమ గరుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ బి.జయమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశ పరీక్షకు సం బంధించిన పూర్తి వివరాలు టిఎస్‌డబ్ల్యుఆర్ఐఈఎస్.ఇన్ వెబ్‌సైట్‌లో అందు బాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ జయమ్మ ఆ ప్రకటనలో సూచించారు.

## చెంగిచెర్ల బాధితులకు నిత్యావసరాలు అందజేత

**బోడుప్పల్ మార్చి 26 (ప్రభాతవార్త) :**
బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని చెంగిచెర్ల మేకల మండి వద్ద మశీదు సమీపంలో జరిగిన సంఘటనలో బాధితులకు బిజెపి నాయకులు నిత్యా వసర సరుకులు అందజేశారు. బిజెపి మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి ఏనుగు సుదర్శన్‌రెడ్డికి చెందిన వైఎస్ రెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు పది రోజులకు సరిపడా నిత్యావసర సరకులను రాష్ట్ర మహిళా మోర్చా అద్యక్షురాలు డా. శిల్పారెడ్డి, ఏనుగు సుదర్శన్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘటనకు బాధ్యులైన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు. హిందువులపై దాడులు జరిగితే హిందువులనే ఇబ్బం దులు పెట్టడం సమంజసం కాదన్నారు. బాధితులనే భయబ్రాంతులకు గురిచే యడం అన్యాయమన్నారు. బాధితులకు బిజెపి అండగా ఉంటుందన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ఆదేశాల మేరకు బాధిలకుల నిత్యావసరాలు అందజేశామని అన్నారు. ఈ కార్య క్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా యువమోర్చా అధ్యక్షుడు బండారు పవన్‌రెడ్డి, బోడుప్పల్ యువమోర్చా అధ్యక్షుడు హరీష్‌యాదవ్, సత్యానారాయణ రెడ్డి, ట్ర స్టు సభ్యులు మహేష్, కిరణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఐటీ నియామకాలు..కార్పొరేట్ దృక్పథంపై చర్చ

**ఘట్‌కేసర్, మార్చి 26, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో ఐటీ నియామకాలు-కార్పొరేట్ దృక్పథం అనే అంశంపై ప్యానెల్ డిస్కక్షన్ నిర్వహించారు. ఏయూ సీఎస్ఇ విభాగం ఆధ ర్యంలో ఇంజనీరింగ్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచుకోవడానికి కావాల్సిన నైపుణ్యతపై ఐటీ నిపుణులు అవగాహన కల్పించారు. డీన్ జి.విష్ణుమూర్తి, ఎంహెచ్‌ఆర్‌డి వ్యవస్థాపకులు వి.పవన్‌కుమార్, సదర్‌ల్యాండ్ టిఏజీ అధికారి డాక్టర్ లక్ష్మణ్‌కుమార్, టిఏఓ డిజిటల్ అసోసియేట్ డైరక్టర్ లావణ్యవల్లూరి, ఇవోక్ టెక్నాలజీస్ అసోసియేట్ డైరక్టర్ జితేంద్ర వంగాలు చర్చల్లో పాల్గొని విద్యార్థులకు ఆధునిక సాంకేతిక విప్లవానికి అనుగుణంగా తమ నైపుణ్యాన్ని మెరుగుపరచు కోవాలి తదితర అంశాలపై విలువైన సూచనలు అందించారు. ఈకార్యక్రమంలో డీన్ వి.విజయ్‌కుమార్, సమన్వయకర్త ఎన్.శంకర్, అధ్యాపకులు రాజశేఖర్‌రెడ్డి, సంధ్యారాణితో పాటు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారు శైలజా ఆగిరెడ్డి

**చేవెళ్ల, మార్చి 26 ప్రభాతవార్త :**
చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారు శైలజా ఆగిరెడ్డి సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం సీఎం క్యాంపు కార్యాలయంలో చేవెళ్ల పార్ల మెంట్ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని చేవెళ్ల మాజీ సర్పంచ్ దంపతులు బండారు శైలజా ఆగిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో చేవెళ్ల ఎంపీ రంజీత్‌రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి ఉన్నారు.

## కొత్తూర్‌లో ఘనంగా హోలీ సంబరాలు..

**కొత్తూర్, మార్చి 26, ప్రభాతవార్త :**
హోలీ పర్వదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కౌన్సిలర్ వీరమోని హేమదేవేందర్‌ముదిరాజ్ కొత్తూర్ పురపాలకతో పాటు మండల ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం హోలీ పండుగ సందర్భంగా హోలీ సంబరాలు అంబరాన్ని అంటుకున్నాయి. కొత్తూర్ పురపాలికతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో చిన్నారులు, యువకులు, ఆడపడుచులు, కుటుంబ సమేతంగా అందరూ హోలీ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసం దర్భంగా వారు మాట్లాడుతూ.... హోలీ పండుగ ముఖ్యఉద్దేశ్యం అధర్మం నశించి ధర్మం జయించిన రోజు హోలీ పండుగ. అలాగే ప్రజలందరూ తమతమ కుటుంబ సభ్యుల మధ్య పండుగ పురస్కరించుకుని జీవితంలో నిరంతరం సుఖసంతో షాల మధ్య గడపాలని, భగవంతుని మనసారా కోరుకుంటూ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు

## బిల్డింగ్‌పై నుంచి పడి బాలుడి మృతి

**నంగునూర్, మార్చి 26, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పాలమాకుల డబుల్ బెడ్ రూం ఇండ్లలో బాలుడు బిల్డింగ్ పై నుంచి జారి పడి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. అబ్దుల్ అర్మమాన్(11) అనే బాలుడు బిల్డింగ్ పై నుంచి ప్రమాదవశాత్తు కాలు జారి పడి మృతి చెందినట్లు గ్రామస్తుల ద్వారా తెలిసింది.

## ప్రమాదవశాత్తున స్కూటీ దగ్ధం

**నర్సాపూర్, మార్చి 26, ప్రభాతవార్త:** నర్సాపూర్ మండలంలోని అచ్చంపేట గ్రామంలో ప్రమాదవశాత్తున ఒక స్కూటీ ధగ్ధమైన సంఘటన చోటు చేసుకుంది, ఈ సంఘటన వివరాలు బాధితుడు కథనం ప్రకారం...... అచ్చంపేట గ్రామానికి చెందిన ఎర్ర రమేశ్ తన స్వంత స్కూటీ పై నర్సాపూర్ నకు వెళ్లి తన పని ముగించుకొని వచ్చినట్లు తెలిపారు. ఈమేరకు రాత్రి బోజనం చేసిన అనంతరం ఇంట్లోనిద్రిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు నిద్రిస్తున్న సమయంలో రాత్రి 2 గంటల ప్రాంతంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తన స్కూటీని తగుల బెట్టారని తెలిపారు. ఈ మేరకు నర్సాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫర్యాధు చేసినట్లు బాదితుడు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పుష్పరాజ్ తెలిపారు.



5కే రన్‌లో పాల్గొన్న అధికారులు, యువకులు

## ఓటరు నమోదుపై అవగాహనకు 5కె రన్

### ప్రారంభించిన ఆర్డీవో పాండు

**జోగిపేట, మార్చి 26, ప్రభాతవార్త:** ఓటరు నమోదుపై అవగాహన పెంచేందు మంగళవారం అందోలు ఆర్డీవో ఆధ్వర్యంలో జోగిపేట నుంచి అన్నాసాగర్ వరకు 5కె రన్ నిర్వహించారు. వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు, విద్యార్థులు, యువకులతోకలిసి అందోలు ఆర్డీవో కార్యాలయం నుంచి అన్నాసాగర్ వరకు 5కే రన్ నిర్వహించారు. దీనికి ఆర్డీవో పాండు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్ల వయస్సు నిండినవారు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు ఎంతో కీలకమైనదని ఆయన సూచించారు. ఈ అవకాశాన్ని అర్హులైన యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు ఐ.వి.భాస్కర్, మున్సిపల్ కమిషనర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## దండకాల వేస్తూ ఆలయానికి విగ్రహాల ఊరేగింపు


దండకాలు వేస్తూ విగ్రహాలను ఊరేగింపుగా తరలిస్తున్న దృశ్యం

**న్యాల్‌కల్, మార్చి 26, ప్రభాతవార్త:** మండలంలోని హద్నూర్ గ్రామం ఆడపడుచులు, వలసదారులతో సందడిగా మారింది. గ్రామంలో కొత్తగా నిర్మించిన శ్రీవీరభద్రేశ్వరస్వామి ఆలయంలో వీరభద్రేశ్వరుడిని ప్రతిష్ఠించేందుకు గ్రామంలోని పోలీసు ఠాణాల వెనుకాలగల దత్తగిరి ఆశ్రమంలో ఉంచిన శ్రీవీరభద్రేశ్వరుడి విగ్రహాన్ని మంగళవారం ఉదయం భక్తులు భాజా భజంత్రీల మధ్య దండకాలు వేస్తూ కేరింతలు కొడుతూ విగ్రహాలను ఆలయానికి తరలించారు. ఆలయంలో వేద బ్రాహ్మణులు స్థల శుద్ధి చేసిన విగ్రహాలను ఉంచారు. ఆలయంలో గణపతిపూజ, విగ్రహాల జల నివాసం, పుష్పనివాసం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో విగ్రహాల ప్రతిష్ఠాపను పురస్కరించుకుని అత్తారింటికి వెళ్లిన అడపడుచులు కుటుంబ సభ్యులతో, చదువులు, వ్యాపారాలకు వలస వెళ్లినవారు రావడంతో గ్రామంలో సందడి నెలకొంది. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

**నేడు విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ట...**

జలావాసం, పుష్పవాసంలోఉన్న శ్రీవీరభద్రేశ్వర, గణపతి, నంది విగ్రహలను ఆలయంలో వేద బ్రాహ్మణులు వేద మంత్రాలు వల్లిస్తుండగా భక్తుల సమక్షంలో విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. విగ్రహాల ప్రతిష్ఠాపన అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు (అన్నదానం) వితరణ చేయనున్నట్లు ఉత్సవ కమిటి బాధ్యులు పేర్కొన్నారు.

## విద్యార్థిని చితకబాదిన టీచర్

**కంది, మార్చి 26, ప్రభాతవార్త:** అభం శుభం తెలియని విద్యార్థిని ఉపాధ్యాయుడు విచక్షణ రహితంగా చితక బాదిన సంఘట కేశరెడ్డి పాఠశాలలో మంగళవారం జరిగింది. ఇందుకు సంబంధించి విద్యార్థి తల్లిదండ్రుల కథనం ప్రకారం... మండలంలోని కేశవరెడ్డి పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న ఎం.మహిత్‌ను ఉపాధ్యాయులు విచక్షణ రహితంగా కొట్టాడు. ఈ విషయాన్ని విద్యార్థి మహిత్ తల్లిదండ్రులకు తెలిపాడు. దీంతో తల్లిదండ్రులు పట్నం మాణిక్యం, పట్నం రవితేజ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన పట్నం మాణిక్యం, రవితేజలు విద్యార్థి సంఘాల నాయకులతో, బిసి విద్యార్థి సంఘాల నాయకులతో పాఠశాలకు చేరుకుని యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను మందలించారు. మరోసారి విద్యార్థులను కఠినంగా దండిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## అక్రమ నిర్మాణాలను అడ్డుకున్న గ్రామస్తులు

**పటాన్‌చెరు, మార్చి 26 ప్రభాతవార్త :** జిన్నారం మండల గడ్డపోతారం గ్రామ పంచాయతీ అల్లీనగర్ గ్రామంలో గల సర్వే నం27లో గల రైతుల నుండి అసైన్డ్ భూమిని లాక్కొని కొన్ని పరిశ్రమలకు కేటాయించిన అధికారులు, దీనిని అదునుగా చూసుకొని పారిశ్రామిక వర్గాలు భామని కుంటని కబ్జాచేస్తే అక్రమ నిర్మాణాలు చేస్తున్న పరిశ్రమ వర్గాలు కుంటను అక్రమంగానే అక్రమించడం దీనిని గ్రామస్తులు అడ్డుకోవడంతో గ్రామస్తులను భయ బ్రాంతులకు గురిచేస్తున్నారు. ఏదేమైనా అసైన్డ్ భూములను పరిశ్రమ వరాలకు కేటాయించడం ఇప్పటికే అల్లీనగర్ గ్రామంలో విపరీతమైన కాలుష్యంతో అవస్థలు పడుతున్నామని, ఇకనైనా పరిశ్రమలను ఈ భూములను కేటాయించవద్దని, అధికారులను కోరారు. ఇకమీదనైన అసైన్డ్ భూములను లాక్కొని పరిశ్రమలకు కేటాయించకుండా రైతులకే కేటాయించినట్లైతే ఈ కాలుష్య తీవ్రత తగ్గుతుందని గ్రామస్తులు కోరుకుంటున్నారు. కావాలనే కొన్ని పరిశ్రమలు ఈ భూములపై కన్నేసి ఆక్రమించుకొని పరిశ్రమలు ఏర్పాటు చేస్తానందుకు అన్నిరకాల ప్రయత్నాలు నాయకులను అధికారులతో కుమ్మక్కై గ్రామస్తులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇక మీదట అసలు భూములను రైతుల నుండి లాక్కోకుండా రైతులకు కేటాయించి భామనుకుంటాను కబ్జాల నుండి కాపాడాలని అల్లీనగర్ గ్రామస్తులు కోరారు.

## ఘనంగా సరస్వతి శిశు మందిరం వార్షికోత్సవం


వార్షికోత్సవంలో నృత్యం చేస్తున్న విద్యార్థినిలు

**కొల్చారం, మార్చి 26 ప్రభాతవార్త:** కొల్చారం మండలం రంగంపేట గ్రామంలో సరస్వతి శిశుమందిరం వార్షికోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతిస్వామి హాజరయ్యారు. వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు రంగంపేట గ్రామానికి చెందిన కీర్తి శేషులు వంజరి ఈశ్వరయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు బహుమతులను అందజేశారు. ఈ కార్యమ్రంలో పాఠశాల కమిటీ చైర్మన్ కామిని శ్రీనివాస్, సెక్రటరీ బొడ్డుల రమేష్ బాబు, ప్రధానోపాధ్యాయులు ఉసికె నవీన్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అంబలీ కేంద్రం ప్రారంభం

**హవేలీఘనపురం, మార్చి 26, ప్రభాతవార్త:** మండల కేంద్రం హవేలీ ఘనపూర్‌లో శ్రీ సత్య సాయి సేవ సమితి జిల్లా అధ్యక్షులు సాయిబాబ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎక్కువ ఉన్న నేపథ్యంలో అంబలి సేవించడం వల్ల ఉపశమనం కలుగుతుందని వివరించారు. అంబలి కేంద్రాన్ని సొంత ఖర్చులతో ఏర్పాటు చేయడం వల్ల బచ్చు జగదీష్ గుప్తను సత్యసాయి సేవా సమితి మరియు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి సభ్యులు మహిళా సభ్యులు, గ్రామ పెద్దలు శ్రీపాల్, రాజశేఖర్, వెంకటేష్, సతీష్, వెంకట్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వైవిధ్యభరితం భారత గ్రామీణ ఆర్థిక వ్యవస్థ


మాట్లాడుతున్న ప్రొఫెసర్ మధుర

**పటాన్‌చెరు, మార్చి 26, ప్రభాతవార్త:** దేశంలోని గ్రామీణ ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరితమైనదని, వ్యవసాయవర్గ సంబంధాలపై చారిత్రక, ఆర్థిక పరిస్థితుల ప్రభావాన్ని గుర్తించాల్సిన ఆవశ్యకత ఉందని డాక్టర్ మధురస్వామినాథన్ అన్నారు. బెంగళూరులోని ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ ప్రొఫెసర్ ఆర్థిక విశ్లేషణ విభాగదిపతి అయిన ఆమె మంగళవారం సమకాలీనభారతదేశంలో వ్యవసాయ సంబంధాలు అనే అంశంపై అతిథ్య ఉపన్యాసం చేశారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్లోని సోషియాలజీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆమె తమిళనాడులో గమనించిన మార్పులను ప్రస్తావిస్తూ, గ్రామీణ భారతదేశంలోని వ్యవసాయ సంబంధాల సంక్లిష్ట, స్వభావంపై ఉపన్యసించారు. మనదేశంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ భూస్వాములు, రైతులు, వ్యవసాయ కార్మికులతో సహా వివిధ తరగతులను అర్థం చేసుకోవడం ప్రాముఖ్యతను ఆమె నొక్కి చెప్పారు. స్థానిక వైవిధ్యాలను, చారిత్రక, ఆర్థిక పరిస్థితుల ప్రభావాన్ని గుర్తించాలన్నారు. గ్రామీణ రుణం, భూమి యజమాన్యం, గ్రామీణ భారతంపై పెట్టుబడిదారి విధానం వంటి సమస్యలను ఆమె వివరించారు. అధ్యాపకులు, విద్యార్థులు సంధించిన ప్రశ్నలకు జవాబులిచ్చారు.

ఈ సందర్భంగా సోషియాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సాకిబ్ ఖాన్ రచించిన ట్రైబ్ క్లాస్ లింకెజ్ త్రిపుర లోని రైతాంగా ఉద్యమ చరిత్ర రాజకీయాలు, అనే పుస్తకాన్ని డాక్టర్ స్వామి నాథన్ ఆవిష్కరించారు. ఈ పుస్తకం త్రిపురలోని గిరిజన జనాభాలో వ్యవ సాయ వర్గ సంబంధాల అభివృద్ధికి సబంధించిన చారిత్రక అధ్యాయానాన్ని వివరిస్తుంది. డాక్టర్ ఖాన్ తన పరిశోధనా ప్రయాణం, ఈ పుస్తకాన్ని రచించడంలో ఎదుర్కొన్న సవాళ్లు, అనుభవాలను ఈ సందర్భంగా పేర్కొన్నారు. జీఎస్‌హెచ్‌ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ గోస్మాన్, జోస్ అతిధని స్వాగతించి, సదస్యులకు పరిచయం చేశారు.


భక్తులకు వాటర్ బాటిళ్లు అందిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

## పాదయాత్ర భక్తులకు ఎమ్మెల్యే వస్తువుల పంపిణీ

**జహీరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** శ్రీదత్తగిరి మహారాజ్ 45వ వార్షిక అమరతిథిని పురష్కరించుకుని నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూర్ మండలం బెల్లాపూర్ దత్తగిరి ఆశ్రమం నుంచి ఝరాసంగం మండలంలోని బర్దీపూర్ గ్రామంలోని శ్రీ దత్తగిరి ఆశ్రమానికి నిర్వహిస్తున్న పాదయాత్ర పల్లకిసేవ సోమవారం రాత్రికి పట్టణంలోని కైలాసగిరి ఆలయానికి చేరుకుంది. మంగళవారం పాదయాత్ర పల్లకి సేవ బర్దీపూర్ ఆశ్రమానికి పాదయాత్రగా పయనమవ్వగా ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాదయాత్ర భక్తులకు ఆశ్రమ పీఠాధిపతులు 108 అవదూత గిరి మహారాజ్(అప్పగారు), సిద్దేశ్వరమహారాజ్ సమక్షంలో దుప్పట్లు, రగ్గులు, వాటర్‌బాటిళ్లు, ఆహార పదార్థాలు పంపిణి చేశారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, మాజీ సర్పంచ్ వెంకటేశం పాల్గొన్నారు.

## ఘనంగా మైసమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం


న్యాల్‌కల్‌లో మైసమ్మ తల్లి ఆలయంలో హోమాలు నిర్వహస్తున్న భక్తులు

**న్యాల్‌కల్, మార్చి 26, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో గ్రామ దేవత మైసమ్మ తల్లి ఆలయ మొదటి వార్షికోత్సవాన్ని మంగళవారం భక్తి శ్రద్ధలతో భక్తులు ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని మైసమ్మ ఆలయాన్ని ఏడాది క్రితం పునర్‌నిర్మాణం చేసి విగ్రహాన్ని ప్రతిష్ఠించిన విషయం పాఠకులకు విధితమే. విగ్రహ ప్రతిష్ఠాపనచేసి ఏడాది పూర్తయిన సందర్భంగా భక్తులు ఆలయంలో హోమాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వార్షికోత్సవ పూజా కార్యక్రమాలకు చేరుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. మొదటి వార్షికోత్సవానికి గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు ఆలయానికి చేరుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

**మర్కుక్, మార్చి 26 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని గణేష్‌పల్లి గ్రామానికి చెందిన వడ్ల ఆంజనేయులు, చీకోటి కిష్టయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న బిజెపి మండల అధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డి మంగళవారం వారి కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.5వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట బిజెపి మండల మాజీ అధ్యక్షుడు రమేష్‌గుప్త, నాయకులు రాజేందర్ సింగ్, కొండ బాలకృష్ణ, కుంట సత్యం, పుట్ట నాగార్జున, పుట్ట అమర్, బొగ్గుల బాలరాజు, నారెడ్డి వెంకట్‌రెడ్డి, బొగ్గుల స్వామి, కుంతం శ్రీను, దేశమైన రామాంజనేయులు, పెద్దగిలక కృష్ణ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయం

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

**దుబ్బాక, మార్చి 26, ప్రభాతవార్త:** దుబ్బాక నియోజకవర్గం నుండి గెలిచి నలుగు నెలలు కావస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి జాడే లేదని, భూ కబ్జాకోరైన ప్రభాకర్ రెడ్డి త్వరలోనే తీహార్ జైలుకు వెళ్లడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం దుబ్బాక పట్టణంలో శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో రూ.100 కోట్లు పంచిపెట్టాడని, అధికంగా భూ కబ్జా చేసి అమయాకులను మోసం చేశాడని ఆరోపించారు. ప్రజా సేవకోసం మా కుటుంబం నిస్వార్థంగా నిజాయితిగా పనిచెయ్యడం జరుగుతుందన్నారు. గెలిచి నాలుగు నెలలు కావస్తున్నా ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి దుబ్బాకకు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. భూ కబ్జాలు చేయడం వలనే దుబ్బాకకు రావాడం లేదన్నారు. కోడి కత్తి డ్రామా, డబ్బులు పంచడంతో గెలిచిన ప్రభాకర్ రెడ్డి, దమ్ముంటే రాజీనామ చేసి మళ్లీ ఎమ్మెల్యేగా గెలిచి చూపించాలని సవాల్ విసిరారు. కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన భూ కబ్జాలపై ఇటీవలే ఓ ఛానల్లో వార్తలు వచ్చాయని గుర్తు చేశారు. మాజీ మంత్రి హరీష్ రావుతో కలసి ప్రభాకర్ రెడ్డి తమ ఫోన్లను ట్యాపింగ్ చేశారని, తమ వద్ద ఆదారాలు ఉన్నాయని తెలిపారు. అతి త్వరలోనే ప్రభాకర్ రెడ్డి కూడా తీహార్ జైలుకిపోవడం ఖాయమన్నారు. ఆయన వెంట నాయకులు అనంతుల శ్రీనివాస్, కొంగరి రవి, యేసు రెడ్డి, నరేందర్ రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్, మచ్చ శ్రీనివాస్, సల్కం మల్లేశం, పాతూరి వెంకట స్వామి గౌడ్, రాజి రెడ్డి, మాజీ సర్పంచులు, నాయకులు ఉన్నారు.


మాట్లాడుతున్న చెరుకు శ్రీనివాస్‌రెడ్డి


వాలీబాల్ పోటీల్లో పాల్గొన్న మాజీ సర్పంచ్ కృష్ణాంజలి వెంకన్న తదితరులు

## గ్రామీణ క్రీడాకారులు జాతీయ క్రీడల్లో రాణించాలి

### తాజా మాజీ సర్పంచ్ కృష్ణాంజలి వెంకన్న

**నర్సాపూర్, మార్చి 26, ప్రభాతవార్త:** గ్రామీణ క్రీడాకారులు జాతీయ. అంతర్జాతీయ క్రీడల్లో రాణించాలని మంతూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కృష్ణాంజలి వెంకన్న అన్నారు. మంగళవారం నర్సాపూర్ మండలంలోని మంతూర్ గ్రామంలో గ్రామ క్రీడాకారుల కోసం వారి స్వంత ఖర్చులతో వాలీబాల్ కోర్టు, వాలీబాల్ కిట్టును అందజేసి క్రీడాకారులకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ కృష్ణాంజలి వెంకన్న మాట్లాడుతూ యువతకు క్రీడలు ఎంతో అవసరమని, విద్యతో పాటు గ్రామీణ క్రీడాకారులు క్రీడల్లో మంచి పేరు ప్రతిష్టలు సంపాదించి గ్రామానికి వారి తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని వారు గుర్తు చేశారు. ఈ క్రీడా మైదానాన్ని క్రీడా కారుల కోసం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉజ్వల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు

**జహీరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** పట్టణంలో నెలరోజుల క్రితం డాక్టర్ ఉజ్వల్ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్న వారికి మంగళవారం శస్త్ర చికిత్సలు చేశారు. హైదరాబాద్‌లోని గ్లోబల్ ఐ హాస్పిటల్‌లో జహీరాబాద్ ప్రాంతానికి చెందిన 4గురు మహిళలకు ఉచితంగా శస్త్ర చికిత్సలు చేసినట్లు డాక్టర్ ఉజ్వల్‌రెడ్డి పేర్కొన్నారు. మరి కొందరికి త్వరలోనే శాస్త్రచికిత్సలు చేయించనున్నట్లు వివరించారు. డాక్టర్ ఉజ్వల్‌రెడ్డి జహీరాబాద్ ప్రజలకు నిరంతరం సేవలందిస్తూ ఉండటం పట్ల పట్టణ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## వెంకట్రాంరెడ్డికి భూనిర్వాసితుల ఉసురు

### -పిసిసి రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి


సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న నాయిని యాదగిరి

**గజ్వేల్, మార్చి 26(ప్రభాతవార్త):** సిద్దిపేట జిల్లా మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ వెంకట్రాంరెడ్డికి ఆర్ అండ్ ఆర్ కాలనీ భూనిర్వాసితుల ఉసురు తగులుతుందని పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి విమర్శించారు. మంగళవారం ప్రజ్ఞాపూర్‌లో నూతనంగా నిర్మిస్తున్న నల్లపోచమ్మ దేవా లయం వద్ద సిసి రోడ్డు నిర్మాణ పనులను ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు శివులుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండపోచమ్మ, మల్లన్న సాగర్ భూనిర్వాసితులను నట్టేట ముంచిన వెంక ట్రాంరెడ్డికి బిఆర్ఎస్ ఎంపి టికెట్ ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్‌గా పనిచేసినప్పుడు మల్లన్నసాగర్, కొండ పోచమ్మ సాగర్ నిర్మాణం కొరకు భూసేకరణచేశారని, అందులో పెద్ద ఎత్తున కుంభకోణం జరిగిందన్నారు. నిర్వాసితులకు ఇప్పటి వరకు ప్యాకేజీ రాకుండా చేసిన ఘనత వెంకట్రాంరెడ్డిదే అన్నారు. దమ్ముంటే మల్లన్న సాగర్ ముంపు గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తుందని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో వెంకట్రాంరెడ్డికి డిపాజిట్ రాదని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నేత నాగరాజు, కిసాన్‌సెల్ మైనార్టీ జిల్లా కార్యదర్శి అజ్గర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండు లక్ష్మణ్, జానీ, దయ్యాల స్వామి, ముట్రాజ్‌పల్లి ఆంజనేయులుయాదవ్, శ్రావణ్‌కుమార్, డాకని బిక్షపతి, సాయి, రాములు, చంద్రయ్య, నర్సింలు, దత్తయ్య, పెర్క నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల డివిజన్ ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక

**చేర్యాల, మార్చి 26, ప్రభాతవార్త :** చేర్యాల డివిజన్ ఎస్ఎఫ్ఐ నూతన కమిటిని ఏర్పాటు చేసుకున్నట్లు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చొప్పరి రవికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డివిజన్ నూతన కమిటి అధ్యక్షులుగా సుద్దాల భాస్కర్, కార్యదర్శిగా ఆముదాల రంజిత్‌రెడ్డి, ఉపాధ్యాక్షులుగా అత్తిని హారిక, తాడూరి భరత్, సహాయక కార్యదర్శులుగా పుర్మ రాకేష్‌రెడ్డి, నాగపురి కిరణ్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ డివిజన్‌లో విద్యారంగంలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని తెలిపారు.

## నాచగిరి బ్రహ్మోత్సవాలకు హన్మంతరావుకు ఆహ్వానం

**వర్గల్, మార్చి 26 (ప్రభాతవార్త):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహ్మాస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఈనెల 29వ తేదీ నుండి ఏప్రిల్ 9వ తేదీ వరకు జరుగనున్నాయి. ఇందులో భాగంగా ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.అన్నపూర్ణ మంగళవారం ఆలయ అర్చకులు, సిబ్బందితో కలిసి దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ హన్మంతరావుకు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా హన్మంతరావు మాట్లాడుతూ స్వామివారి బ్రహ్మోత్సవాలకు తప్పకుండా హాజరవుతానని తెలిపినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి అన్నపూర్ణ తెలిపారు.


హన్మంతరావుకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దృశ్యం

## గ్రూపు పరీక్షలకు ఉచిత శిక్షణ

**సంగారెడ్డి టౌన్, మార్చి 26, ప్రభాతవార్త:** గ్రూప్ 1,2,3,4, కానిస్టేబుల్ తదితర రాష్ట్రస్థాయి ఉద్యోగాల సాధించుకునేందుకు ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఫౌండేషన్ కోర్సు ద్వారా 3 నెలల పాటు ఉచిత శిక్షణను అందిస్తున్నట్లు జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు టి అఖిలేష్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత శిక్షణ అందుకునేందుకు అభ్యర్థులు ఈ నెల 28వ తేదీలోగా సమీకృత బాలుర వసతి గృహం హాస్టల్‌లో స్పాట్ అడ్మిషన్లు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9440478004, 9849907051లను సంప్రదించాలన్నారు. డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు కుల, ఆదాయం, పదవ తరగతి, డిగ్రీ, ఆధార్‌కార్డు, పాస్‌పోర్ట్ ఫొటోతో స్పాట్ అడ్మిషన్‌లకు హాజరు కావాలని అఖిలేష్‌రెడ్డి సూచించారు.

## ఝరాసంగంలో ఘనంగా హోలీ పండగ


ఝరాసంగంలో రంగులు పూసుకుంటున్న చిన్నారులు

**ఝరాసంగం, మార్చి 26, ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో సోమవారం హోలీ పండగను పురస్కరించుకుని రంగులు పూసుకున్నారు. చిన్నా పెద్ద తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలిపుకున్నారు. ఆనందోత్సవాలతో ప్రజలు పండగను పసందుగా జరుపుకున్నారు.

## ప్రిన్సిపల్ వేధిస్తున్నాడంటూ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిని ఫిర్యాదు

### డిఎస్పీ ఆదేశాల మేరకు కేసు నమోదు

**జోగిపేట, మార్చి 26, ప్రభాతవార్త:** కొంతకాలంగా ప్రిన్సిపాల్ వేధిస్తున్నాడంటూ అందోలు–జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని మహిళా పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన ఒక మహిళా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి మంగళవారం జోగిపేట పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదుచేసింది. వెంటనే పోలీసులు ఈ విషయాన్ని సిఐ ద్వారా డిఎస్పీకి తెలపటంతోపాటు మహిళా ఉద్యోగిని, ప్రిన్సిపాల్‌ను సంగారెడ్డి డిఎస్పీ వద్దకు తీసుకువెళ్లారు. కళాశాలలో 2015 నుంచి ఔట్ సోర్సింగ్ పద్ధతిలో జూనియర్ అసిస్టెంటుగా పనిచేస్తున్న మహిళా ఉద్యోగిని కొంతకాలంగా ప్రిన్సిపాల్ తీవ్రంగా ఇబ్బందులు పెడుతున్నట్లు వివరించారు. కళాశాలలోని మిగతా సిబ్బందిని తనకు అనుకూలంగా మలుచుకుని తనను మాత్రం వేధిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తనకు సంబంధం లేని సమయంలో కళాశాలలో విధుల నుంచి బహిష్కరించబడిన ఓ ఉద్యోగికి సంబంధించిన సమాచారాన్ని తాను ఇవ్వాలంటూ వత్తిడి తేవటం, మిగతా పనుల విషయంలో తనపైనే ఒత్తిడి పెంచటం చేస్తున్నాడని, ఇదంతా వ్యక్తిగతంతా తాను ప్రిన్సిపాల్‌కు దగ్గరవ్వాలనే చేస్తున్నారని ఆమె ఆరోపిస్తుంది. ఇదే విషయమై కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రావును సంప్రదించగా ఇందులో ఏమాత్రం వాస్తవం లేదని, కేవలం నన్ను బదలాం చేయడానికే ఆమె అలా చేస్తున్నారని తెలిపారు. ఆమెను వ్యక్తిగతంతా ఇబ్బందిపెట్టినట్లు ఏమైనా ఆధారాలు ఉంటే చూపమనాలని ఆయన కోరారు. ఈ పరిస్థితుల్లో విషయం సంగారెడ్డి డిఎస్పీ వద్దకు చేరింది. కాగా ఇరువురిని వేర్వేరుగా సంప్రదించి సమాచారం అడిగి తెలుసుకున్న డిఎస్పీ సత్తయ్య ఇందుకు సంబంధిచి ప్రస్తుతానికి మహిళా ఉద్యోగి ఫిర్యాదు మేరకు ముందుగా కేసునమోదు చేయాలని అదేశించారు. ఈ మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు జరపుతామని జోగిపేట ఎస్ఐ అరుణ్‌కుమార్‌గౌడ్ తెలిపారు.

## నూతన బోరు ప్రారంభం


బోరు మోటారును స్విచ్ ఆన్ చేసి ప్రారంభిస్తున్న వాల్దాస్ మల్లేష్‌గౌడ్

**కొల్చారం, మార్చి26 ప్రభాతవార్త:** బీజేపీ నాయకులు రఘువీరారెడ్డి, వాల్దాస్ మల్లేష్‌గౌడ్‌లకు అంసానిపల్లి గౌడ సంఘం సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని అంసానిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి గౌడ సంఘం సభ్యుల కోరిక మేరకు రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు రఘువీరారెడ్డి అందజేసిన 84 వేల రూపాయల విరాళంతో బోరు వేయించగా పుష్కళంగా నీళ్లు రావడం జరిగింది. రాష్ట్ర బీజేపీ నాయకులు వాల్దాస్ మల్లేష్‌గౌడ్ అందజేసిన 42 వేల రూపాయల విరాళంతో బోరు మోటారు, పంపును కొనుగోలు చేశారు. వాల్దాస్ మల్లేష్‌గౌడ్ నూత బోరు మోటారును స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్, బూత్ అధ్యక్షులు రవీందర్‌గౌడ్, నర్సాగౌడ్, యాదాగౌడ్, చంద్రాగౌడ్, రామస్వామిగౌడ్, ప్రవీణ్‌గౌడ్, వెంకట్‌గౌడ్, శ్రీశైలంగౌడ్, శేఖగౌడ్, జనార్ధన్‌గౌడ్, శివరాములుగౌడ్, దుర్గాగౌడ్, సాయిగౌడ్, రామాగౌడ్, నితిన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 'పది' పరీక్షా కేంద్రాలను పరిశీలించిన డిఇవో


పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఈవో రాధాకిషన్

**వెల్దుర్తి, మార్చి 26 ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా 68 పదవ తరగతి పరీక్షా కేంద్రాలు ఉండగా అందులో 10,300 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ తెలిపారు. మంగళవారం వెల్దుర్తిలోని పదవ తరగతి పరీక్ష కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పరిశీలించారు. జిల్లావ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని, ఇప్పటి వరకు ఎక్కడా మాల్‌ప్రాక్టిసింగ్ కేసులు నమోదు కాలేదన్నారు. పోలీస్ స్టేషన్ లేని గ్రామాల్లో 16 పరీక్ష కేంద్రాల్లో సిట్టింగ్ స్క్వాడ్‌లను నియమించామన్నారు. ఈనెల 30న పరీక్షలు ముగుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో యాదగిరి, సిబ్బంది ఉన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి అస్థిపంజరం లభ్యం

**జహీరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** మండలంలోని తుంకుట గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి అస్థిపంజరంను పోలీసులు మంగళవారం కనుగొన్నారు. జహీరాబాద్ రూరల్ ఎస్ఐ వరప్రసాద్ కథనం ప్రకారం...మంగళవారం ఉదయం 10.30 గంటల ప్రాంతంలో తుంకుంట ఫారెస్ట్ బీటీ అధికారి ఏ రూపుల భాస్కర్ చెట్ల పొదలను సిబ్బందితో శుభ్రం చేయిస్తున్న క్రమంలో అటవీ ప్రాంతంలోని కాలువలో గుర్తు తెలియని మగ వ్యక్తి శవం (అస్థిపంజరం) కానవచ్చిందన్నారు. విషయాన్ని గ్రామ మాజీ సర్పంచ్ రాజు, పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించినట్లు పేర్కొన్నారు. మృతుడి వయసు 60 నుంచి 65 సంవత్సరాల మధ్యలో ఉంటుందని ఎస్ఐ పేర్కొన్నారు. గుర్తు తెలియని శవాన్ని గుర్తించిన వారు రూరల్ పోలసు ఠాణాకు సమాచారం అందించాలని ఎస్సై వరప్రసాద్ సూచించారు.